https://epaper.kalamnigha.in

కలం నిఘా

WWW.KALAMNIGHA.COM.

హైదరాబాద్ : మంగళవారం 12 మార్చి 2024 | తెలుగు దినపత్రిక | సంపుటి: 13, సంచిక : 342, పేజీలు : 8, వెల :4/-

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam






## అగ్ని-5 ప్రయోగం విజయవంతం

**భారత రక్షణ రంగ చరిత్రలో అరుదైన ఘట్టం**
**దేశీయంగా అభివృద్ధి చేసిన ఎంఐఆర్వీ టెక్నాలజీ**

న్యూఢిల్లీ మార్చి 11 (నిఘా న్యూస్) భారత్ రక్షణ రంగ చరిత్రలో అరుదైన ఘట్టం నమోదైంది. అగ్ని-5 క్షిపణి ప్రయోగం విజయవంతమైంది. ఈ క్షిపణిని పూర్తి దేశీయంగా అభివృద్ధి చేశారు. దీన్ని మొదటిసారిగా గాల్లోకి పంపగా, అంచనాలను అందుకుంటూ డీఆర్డీవో శాస్త్రవేత్తలను ఆనందానికి గురిచేసింది. ఈ ప్రాజెక్టును

మిగతా 2లో..

# తీరొక్క ఏషాలు నూటొక్క మోసాలు



## కాంగ్రెస్ గేట్లు తెరిస్తే బిఆర్ఎస్ ఖాళీ :రేవంత్

- ప్రధాని మోడీ తీరును ఎండగట్టిన ముఖ్యమంత్రి
- డబుల్ ఇళ్లున్న ఊరు చూపితే ఓట్లు అడగబోం
- పేదల కలలతో కేసీఆర్ రాజకీయ వ్యాపారం చేశారు
- రూ.22,500 కోట్లతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- భద్రాద్రి వేదికగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం
- 92 రోజుల్లోనే గ్యారంటీ పథకాలు అమలు
- మీడియా రంగంలోని పేదలకు ఇందిరమ్మ ఇల్లు

భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 11(నిఘా న్యూస్) భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం ఎంతో సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భగవంతుడి సన్నిధిలో ఈ కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అన్నింటికి మించి కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న ఖమ్మం జిల్లా నుంచి కార్యక్రమం చేపట్టడం మరింతి ద్విగుణీకృతంగా ఉందన్నారు. సోమవారం భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదల సొంతింటి కల నాడు ఇందిరమ్మ పాలనలో ఉంటే నేడు ప్రజా పాలనలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల పథకం అని అన్నారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉండేలా పేద వాళ్ళు ఆత్మ గౌరవంతో బతికేలా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇంటి పట్టా ఆడబిడ్డ పేరు మీద ఇస్తామన్నారు. డబ్బా ఇళ్ళు వద్దు పండగ పూట బిడ్డ అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు అంటూ పేదల కలల మీద కేసీఆర్ రాజకీయ వ్యాపారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ మోసానికి కాలం చెల్లిందని తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెట్టారన్నారు. ఇలా పదేళ్ల ప్రజలను మోసం చేశారని అన్నారు. బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని, పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరా గాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం

మిగతా 2లో..






## ఏపీలో కొలిక్కి వచ్చిన సీట్ల ఖరారు

**చంద్రబాబు నివాసంలో ఎనిమిది గంటల పాటు చర్చలు**
**జనసేన, బీజేపీకి 31 అసెంబ్లీ స్థానాలు, 8 ఎంపీ సీట్లు**

విజయవాడ మార్చి 11 (నిఘా న్యూస్) ఏపీలో వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా చేతులు కలిపిన టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల సర్దుబాటుపై ఓ అవగాహన కుదిరింది. ఉండవల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబు సమావేశంలో ఈ మధ్యాహ్నం నుంచి దాదాపు 8 గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన సమావేశం ముగిసింది. టీడీపీ తరపున చంద్రబాబు, జనసేన నుంచి పవన్ కల్యాణ్, బీజేపీ తరపున గజేంద్ర సింగ్ షెకావత్, బైజయంత్


మిగతా 2లో..



2 లో..

### మోడీ కాళ్లముందు మోకరిల్లిన బాబు

**మూడు కాదు ముప్పై పార్టీలు వచ్చినా భయపడేది లేదు**
**బొత్స సత్యనారాయణ**



2 లో..

### విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదు

- గతేడాది వసూలు చేసిన ఛార్జీలే ఈ ఏడాదీ వర్తింపు
- ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సివి. నాగార్జున రెడ్డి



## వైభవంగా యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు

**పట్టువస్త్రాలు సమర్పించిన రేవంత్ దంపతులు**

యాదగిరిగుట్ట మార్చి 11(నిఘా న్యూస్) శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యా యి. మొదటి రోజు వేడుకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. ఆయనతో పాటు మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు పూజల్లో పాల్గొన్నారు. తొలిసారిగా సీఎం హోదాలో యాదగిరిగుట్టకు వచ్చిన రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పూజలో పాల్గొన్న రేవంత్ రెడ్డి సతీసమేతంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. గర్భ గుడిలో

మిగతా 2లో..




## సికింద్రాబాద్-విశాఖ మధ్య మరో వందేభారత్


**నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ మార్చ్11(నిఘా న్యూస్) దేశంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే 12న మంగళవారం దేశవ్యాప్తంగా రూ.85 వేల కోట్ల విలువైన 6 వేల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ

## యాదగిరిగుట్టలో జిల్లా నేతలకు ప్రాధాన్యత

**భట్టిని అవమానించారు అనడం సరికాదు**
**భట్టి విక్రమార్కను పక్కన కూర్చోబెట్టడంపై మల్లు రవి వివరణ**

2 లో..



## అభివృద్ధికి నిదర్శనం పులివెందుల

**861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి**

పులివెందుల మార్చ్11(నిఘా న్యూస్) అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయం అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఒక్క రోజు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన జగన్ మోహన్ రెడ్డి సోమవారం పులివెందుల పట్టణ, నియోజకవర్గ పరిధిలో రూ. 861.84 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు తన సొంత గడ్డపై ముఖ్యమంత్రిగా మీ అందరిముందు నిలుచున్నానంటే, మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దీవెనలే' అన్నారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనుల కు శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి అనేది అనంతం అని కాలానుగుణంగా అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుందన్నారు. సొంతగడ్డపై మమ కారం ఎప్పటికీ తీరిపోయేది కాదన్నారు ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాలన్నింటిలోను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పాల్గొనగా జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు అన్ని కార్యక్రమాలను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ అవినాష్ రెడ్డితో పాటు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఎం.టి.కృష్ణబాబు, పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక నాయకు లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## వ్యవసాయంలో డ్రోన్ల వాడకంపై మహిళలకు శిక్షణ

***దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం**
**సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోడీ**

న్యూఢిల్లీ మార్చి11(నిఘా న్యూస్) భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన దిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత

మిగతా 2లో..



## 11 వందల ఎకరాల భూములను కొట్టేసిన బాబు బృందం

**ఆ భూముల విలువ రూ.4,400 కోట్లుగా అభియోగం**
**చంద్రబాబుపై చార్జిషీట్ దాఖలు చేసిన సీఐడీ**

అమరావతి మార్చి 11 (నిఘా న్యూస్) అమరావతి భూముల కేసులో కీలక పరిణామం చంద్రబాబు, నారాయణ తదితరులు 1,100 ఎకరాల భూములు కొట్టేశారని ఆరోపణ ఆ భూముల విలువ రూ.4,400 కోట్లు అని వెల్లడి అమరావతి అసైన్ మెంట్ భూముల వ్యవహారానికి సంబంధించిన కేసులో ఏపీ సీఐడీ అధికారులు టీడీపీ అధినేత చంద్రబాబుపై నేడు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో రూ.4,400 కో వేరే ఎక్కడైనా సైట్ లో కనబడితే వేయండి వాడుకోండి ట్ల మేర కుంభకోణం జరిగినట్టు సీఐడీ ఆరోపించింది. ఇందులో చంద్రబాబును ప్రధాన నిందితుడిగా, మాజీ మంత్రి నారాయణ, సుధీర్ బాబు,

మిగతా 2లో..

## ఏపీలో కొలిక్కి వచ్చిన సీట్ల ఖరారు

మొదటిపేజీ తరువాయి..
పండా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీట్ల సర్దుబాటు, ఎవరెక్కడ పోటీ చేయాలన్న అంశంపై క్షుణ్ణంగా చర్చించారు. సుదీర్ఘ సమావేశం అనంతరం సీట్ల పంపకం వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. పొత్తులో భాగంగా జనసేన, బీజేపీకి 31 అసెంబ్లీ స్థానాలు, 8 ఎంపీ స్థానాలు కేటాయించారు. ఇందులో జనసేన 21 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీ స్థానాల్లో పోటీ చేయనుండగా... బీజేపీ 10 అసెంబ్లీ స్థానాలు, 6 లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇక, టీడీపీ 144 అసెంబ్లీ స్థానాలు, 17 ఎంపీ స్థానాల్లో బరిలో దిగనుంది. ఇటీవల జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుందని ప్రకటించినప్పటికీ, బీజేపీ కూడా పొత్తులోకి వచ్చిన నేపథ్యంలో ఆ ప్రకటనకు నేడు సవరణ చేసినట్టు తెలుస్తోంది. సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో, మూడు పార్టీలు అభ్యర్థుల జాబితాలపై దృష్టి సారించనున్నాయి.

## విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదు

**విజయవాడ మార్చ్11(నిఘా న్యూస్) రాష్ట్రంలోని** విద్యుత్ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీల భారం లేకుండా కొత్త టారిఫ్ ను రూపొందించడం జరిగిందని ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) 2024`25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్ టారిఫ్‌ను సోమవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ,రైతుశిక్షణ కేంద్రం నందు జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ.. చట్టప్రకారం టారిఫ్ రూపకల్పన జరిగిందని, ఇందులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి అభ్యంతరాలు, సూచనలు కూడా స్వీకరించామన్నారు. ఇంధన ధరల అంచనాలకు, వాస్తవికతకు తేడా ఉంటుందని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వార్షిక ఆదాయ అవసరాల నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.56,573.03 కోట్లకు ప్రతిపాదనలు పంపగా రూ.56,501.81 కోట్లకు కమిషన్ ఆమోదం తెలిపిందన్నారు. వార్షిక ఆదాయ అంతరం నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.13,624.67 కోట్లు ప్రతిపాదించగా రూ.15,299.18 కోట్లకు కమిషన్ ఆమోదించిందన్నారు. 2024`2025 ఆర్థిక సంవత్సరానికి ఈ మూడు డిస్కమ్ లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13,589.18 కోట్ల మేర సబ్సిడీ అందించనుందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సబ్సిడీ క్రింద రూ.3,453.96 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ సభ్యులు ఠాకూర్ రామసింగ్, పి.వెంకట రామరెడ్డి, ఏపీజెన్‌కో ఎండీ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, సీపీడీసీఎల్ సీఎండీ కె.సంతోష్ రావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీ కాళ్ల ముందు మోకరిల్లిన బాబు

**విశాఖపట్నం మార్చి 11 (నిఘా న్యూస్)** టిడిపి, జనసేన బిజెపి పొత్తుపై భయపడేది లేదని రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మరొకసారి ముఖ్యమంత్రి అవుతారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు సోమవారం సాయంత్రం విశాఖలోని తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్ధం సభలకు వచ్చిన ప్రజలు ప్రతిపక్షాలకు కనపడలేదని కొన్ని పత్రికలు సిద్ధం సభకు వచ్చిన వారు గ్రాఫిక్స్ అనే భ్రమల్లో ఉన్నారని ఆయన అన్నారు. అసలు రాష్ట్రంలో బిజెపి, జనసేన పార్టీల ఉనికి లేదని ఎన్నికల తర్వాత టిడిపి ఉనికి కూడా ఉండదని ఆయన జోస్యం చెప్పారు. మీకు మీ పిల్లలకు మంచి జరిగి ఉంటే నా వల్ల మీ భవిష్యత్తు బాగుంటుందని మీకు అనిపిస్తేనే నాకు ఓటు వేయండి అని జగన్ మోహన్ రెడ్డి అడుగుతున్నారని, ఆయన చంద్రబాబు లా మోసాలు చేయలేదని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ఇంకా ఏం కావాలో చెప్పండి అని అడుగుతున్న ముఖ్యమంత్రిని ఇంతవరకు చూడలేదని అందుకే జగన్మోహన్ రెడ్డిని మరొకసారి 2024 ఎన్నికల్లో గెలిపించమని కోరుతున్నానని ఆయన అన్నారు. అంతేకాకుండా గత పది రోజులుగా చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయాలు చూస్తున్నామని బిజెపితో పొత్తు కోసం ఆయన వెంపర్లాట, మీకు ఏం కావాలంటే అదే ఇస్తామని బిజెపికి దాసోహం అని చంద్రబాబు వారి కాళ్ళ వద్ద మోకరిల్లాడని అన్నారు. పొత్తుకు ముందు బీజేపీ ఉత్తరాది నాయకులు చంద్రబాబు గురుంచి మాట్లాడినవి, బీజేపీ వాళ్ళ గురుంచి చంద్రబాబు మాట్లాడినవి వారు మర్చిపోయినా ప్రజలు మర్చిపోరని అధికారం కాదు ప్రజా సంక్షేమం ముఖ్యం అన్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పొత్తుకు భయపడకుండా 175 కి 175 వస్తాయని ధీమాతో ముందుకు వెళ్తున్నామని , తమ ప్రభుత్వ హయంలో ప్రజల ఆదాయం పెరిగిందని , రైతులకు పెట్టుబడులు పెరిగాయని ప్రజల దగ్గరకి సచివాలయం ద్వారా పాలనా వెళతోందని , పిల్లల భవిష్యత్తుకి భరోసా ఈ ప్రభుత్వం ద్వారానే లభించిందని ఆయన అన్నరు.

## అగ్ని-5 ప్రయోగం విజయవంతం

మొదటిపేజీ తరువాయి..
మిషన్ దివ్యాస్త్రగా పేర్కొంటున్నారు.అగ్ని-5 క్షిపణిలో మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీ ఎంట్రీ వెహికల్ టెక్నాలజీ వినియోగించారు. ఎంఐఆర్వీ టెక్నాలజీతో రూపొందించిన క్షిపణిని ఒక్కసారి ప్రయోగించాక, అందులోని వార్ హెడ్ పలు శాఖలుగా విడిపోయి, అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది. మొట్టమొదటి ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ డీఆర్డీవో సైంటిస్టులను అభినందించారు. డీఆర్డీవో శాస్త్రవేత్తలు చేపట్టిన మిషన్ దివ్యాస్త్ర పట్ల గర్విస్తున్నానని తెలిపారు.కేంద్రమంత్రి కిరణ్ రిజిజు కూడా అగ్ని-5 పరీక్షపై స్పందించారు. ఇక నుంచి భారత్ పై ఎవరైనా దాడి చేయాలనుకుంటే ఒకటికి పది సార్లు ఆలోచించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అగ్ని-5తో భారత రక్షణ సామర్థ్యం మరో ఎత్తుకు చేరిందని వివరించారు.

## నీ కవితను తప్పకుండా మళ్లీ వింటానమ్మా

### రాష్ట్రపతి నిలయం మేనేజర్ రజని ప్రియా



**హైదరాబాద్, మార్చి 11, ( నిఘా న్యూస్)** బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో వివిధ భాషలకు సంబంధించి 200 మందికిపైగా కవయిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషలో పాల్గొన్న కవులు కూడా ఉన్నారు. కవయిత్రి అమీనా కలందర్ కవితను మెచ్చిన రాష్ట్రపతి నిలయం మేనేజర్ రజని ప్రియా కవయిత్రిని అభినందించారు. తెలుగు భాషలో ఇలాగే రాణించి.. మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆశిస్తున్నాను అన్నారు. తెలుగులో ఇంత చక్కని కవితను రాయడం నిజంగా అభినందించదగ్గ విషయని ఆనందాన్ని వ్యక్త పరిచారు.

**థ్యాంక్యూ మేం. : కవిరత్న అమీనా కలందర్**

దాదాపు 200 మందికి పైగా వివిధ భాషల్లో పాల్గొన్న కవులల్లో కేవలం నా కవితనే గుర్తించి నన్ను అభినందించినందుకు రాష్ట్రపతి నిలయం మేనేజర్ రజని ప్రియాకు అలాగే తనను రాష్ట్రపతి నిలయంలో కవిసమ్మేళనానికి అహ్వానించినందుకు అక్షరాయన్ నిర్వాహకులు అయినంపుడి శ్రీలక్ష్మీ, విశ్వైకలకు కవయిత్రి అమీనా కలందర్ కృతజ్ఞతలు తెలిపారు.



# తీరొక్క ఏషాలు నూటొక్క మోసాలు

మొదటిపేజీ తరువాయి..
ప్రారంభించానని ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాంమని పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని డిమాండ్ చేశారు. 2022 నాటికి అందరికి ఇళ్లు అని చెప్పి మోడీ మోసం చేశారని అన్నారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో పాటు బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు కూడా ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. 'తెలంగాణలో ఎన్ని ఇళ్ళు ఇచ్చారో బీజేపీ నాయకులు చెప్పాలి. ఢిల్లీలో రైతులను తుపాకీ తూటాలకు బలి తీసుకుంది మోదీ సర్కార్. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ బీజేపీ నేతలని నిలదీయాలి. కేసీఆర్, మోదీనీ బహిరంగ సభలో బండకేసి ఉతుకుతాం' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉందని భట్టి పేర్కొన్నారు.





అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని, ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని, పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కమ్యూనిస్టుల మధ్య గతంలో వైరుధ్యాలున్నా నేడు కాంగ్రెస్ సీపీఐ కలసి పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదన్నారు. రామాలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల చెప్పారని, రిటైనింగ్ వాల్ కోసం రూ.500 కోట్లు ఈరోజే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. 92 రోజుల్లోనే గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 24 కోట్ల మంది ఆడ బిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో పేదల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆడబిడ్డల కన్నీళ్ళు తుడవడానికి సోనియమ్మ ఆలోచనలతో రూ.500 కే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. పేదల ఇళ్లకు కరెంట్ బిల్లులు భారం లేకుండా గృహ జ్యోతి పథకం తీసుకొచ్చామన్నారు. 4 లక్షల 50 వేల ఇళ్లు నిర్మాణం కోసం నేడు ఇందిరమ్మ పథకం ప్రారంభించామన్నారు. వేలాది మంది ఆడ బిడ్డల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని తెలిపారు. మీడియా రంగంలో ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల పొంగులేటి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీతక్క, కొండా సురేఖ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కూనంనేని, తెల్లం వెంకట్రావ్, కోరం కనకయ్య, రాగమయి, జారే ఆదినారాయణ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వైభవంగా యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు



మొదటిపేజీ తరువాయి..
ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితుల వేదాశీర్వచాలు తీసుకున్నారు. వారికి వేద పండితులు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన తొలి రోజు వేడుకలో సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు



ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొండా సురేఖ, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ పూజల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి యాదగిరి గుట్టకు వస్తున్న వేళ భారీగా కాంగ్రెస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాసేపు తోపులాట జరిగింది. కొందరు కాంగ్రెస్ నేతలను గుడి వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకోవడం చర్చనీయాంశమైంది. పోలీసుల తీరుకు నిరసనగా వారంతా ధర్నా చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి సర్ది చెప్పడంతో వారంతా శాంతించి ఆందోళన విరమించారు. ఇకపోతే యాదగిరిగుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి బ్రహ్మోత్సవాలు కావడంతో ఆ పార్టీ నాయకులు కూడా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తొలి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తీవాచనం, అంకురారోపణం, విశ్వక్సేనారాధన, రక్షాబంధనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ తో పాటు సీనియర్ మంత్రులు వేడుకల్లో పాల్గొని భద్రాచలం వెళ్లారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో కొండపైన దేవస్థానం అధికారులు ఆంక్షలు విధించారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు దర్శనాలను నిలిపివేసారు. కొండపైకి వచ్చే భక్తుల వాహనాలను అనుమతించలేదని స్పష్టం చేశారు. సీఎం, మంత్రుల పర్యటన తర్వాత యధావిధిగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 11 రోజులపాటు జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు 21న జరిగే శృంగార డోలోత్సవంతో ముగియనున్నాయి. ప్రధాన ఆలయ ఉద్ఘాతన తర్వాత రెండోసారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్తర మాడ వీధుల్లో స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు స్వామి వారికి నిత్య మొక్కు, కళ్యాణాలు, సుదర్శన నారసింహ హవన పూజలను నిలిపి వేసినట్లు అధికారులు వెల్లడిరచారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు చెప్పారు.స్వామివారి బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. పదివేల మంది కూర్చునేలా ప్రత్యేక కళ్యాణ మండపాన్ని ఆలయ అధికారులు సిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 17న స్వామివారి ఎదుర్కోలు, 18న తిరు కళ్యాణ మహోత్సవం, 19న స్వామి వారి దివ్య విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. 13 నుంచి స్వామి వారి అలంకార సేవలు కొనసాగనున్నాయి. ఈనెల 15 నుంచి సంగీత సాహిత్య మహాసభలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలు జరిగే 11 రోజులపాటు ఆర్జిత సేవలైన నిత్య, శాశ్వత మొక్కు కళ్యాణాలు, సుదర్శన నారసింహ హోమం, బ్రహ్మోత్సవం వంటి పూజలను తాత్కాలికంగా రద్దు చేశారు.

# వ్యవసాయంలో డ్రోన్ల వాడకంపై మహిళలకు శిక్షణ



మొదటిపేజీ తరువాయి..
మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు 'నమో డ్రోన్ దీదీ'లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి



దీదీల విజయగాథలను వెల్లడిరచారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రెండు వేల కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బృందాలకు రూ.8 వేల కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ



ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15 వేల స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు.ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో మహిళల జీవితాలు దుర్భరంగా ఉండేవి. వారికి సాయం చేయడానికి బీజేపీ అన్నివిధాలా సహకరిస్తోంది. మరుగుదొడ్ల ఉపయోగం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం, కలప, బొగ్గు వంటి వాటి వల్ల కలిగే దుష్పరిణామాలు, బ్యాంకు ఖాతాల ఆవశ్యకత వంటి అనేక విషయాలను మహిళలకు వివరించాను. ఇలా చేసినందుకు నన్ను కాంగ్రెస్ వంటి పార్టీలు ఎగతాళి చేసి, అవమానించాయి. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ.8 లక్షల కోట్లకుపైగా మహిళలకు పంపిణీ చేశాం. మహిళలకు చిన్నపాటి సాయం చేసినా వారు ఇతరులకు సాయం చేస్తారనేది నా అనుభవంలో తెలుసుకున్నాను. తమ కుటుంబాల కోసం ఆలోచించే రాజకీయ నాయకులు ఈ అంశాల గురించి ఎప్పుడూ అర్థం చేసుకోలేరని మోదీ విమర్శించారు. సశక్త్ నారీ`విక్షిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక బృందాలకు బ్యాంకు రుణాలుగా దాదాపు 8 వేల కోట్లను మోదీ పంపిణీ చేశారు.

## 11 వందల ఎకరాల భూములను కొట్టేసిన బాబు బృందం

మొదటిపేజీ తరువాయి..
అంజనీకుమార్ లను ఇతర నిందితులుగా పేర్కొంది. రాజధాని నగర ప్లాన్ పేరిట చంద్రబాబు తదితరులు 1,100 ఎకరాల స్థలం కొట్టేశారని సీఐడీ అభియోగాలు మోపింది. అందుకోసం భూ రికార్డులను తారుమారు చేశారని చార్జిషీట్ లో ఆరోపించింది. ఈ భూముల కేసు 2020లో మంగళగిరి పోలీస్ స్టేషన్ లో నమోదైంది. గతంలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు, ఇతర మంత్రులు తమ బినామీల సాయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన భూములు చేజిక్కించుకున్నారని సీఐడీ తెలిపింది. వారికి ఎలాంటి ప్యాకేజి చెల్లించలేదని, అతి తక్కువ ధరలకే ఆ భూములను లాగేసుకున్నారని పేర్కొంది. నిషిద్ధ జాబితాలో ఉన్న ఆ భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు, జీపీఏలు ఇచ్చేందుకు మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ వర్గాలపై ఒత్తిడి తీసుకువచ్చారని సీఐడీ అభియోగాలు మోపింది.

## యాదగిరిగుట్టలో జిల్లా నేతలకు ప్రాధాన్యత

**హైదరాబాద్ మార్చి 11 (నిఘా న్యూస్)** యాదగిరిగుట్టలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందంటూ బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి మండిపడ్డారు. సోమవారం ఆయన గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. బీఆర్ఎస్ దళితులను, దళిత నాయకులను ఎలా అవమానించిందో అందరికి తెలుసునన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు భట్టి విక్రమార్కకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇస్తే సీఎల్పీ విలీనం అంటూ కొత్త కథ అల్లి ఆయనకు ప్రధాన ప్రతిపక్ష హోదా లేకుండా చేసిందని ఆరోపించారు.కానీ ఇప్పుడేమో అవమానం అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ముఖ్యమంత్రి అని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ పదేళ్లు పాలించారని మండిపడ్డారు. కానీ మల్లు భట్టికి ఉప ముఖ్యమంత్రిగా, ప్రధాన ప్రతిపక్ష నేతగా అవకాశం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. పక్కన కూర్చోబెట్టడంపై వివరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కన యాదగిరిగుట్టలో నల్గొండ జిల్లా మంత్రులను కూర్చోబెట్టారని, మిగతా వారిని ఆ పక్కన కూర్చోబెట్టారన్నారు. భద్రాచలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కూర్చోబెట్టారని వివరించారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు చాలా సఖ్యతతో, సమన్వయంతో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో జరిగే అంశాలపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడాల్సిన అవసరం లేదని మల్లు రవి చురక అంటించారు.

## సికింద్రాబాద్`విశాఖ మధ్య మరో వందేభారత్

మొదటిపేజీ తరువాయి..
ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు దేశంలోని వివిధ స్టేషన్ల మధ్య 10 కొత్త వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అయితే వీటిలో మన తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్‌విశాఖపట్టణం మధ్య నడవనున్న రెండో వందే భారత్ రైలును కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ఇది రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ప్రారంభం కానున్న మూడో వందే భారత్ రైలు కావడం విశేషం. ఈ ట్రైన్ ఈనెల 13 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు వారానికి ఆరు రోజులు నడుస్తుంది. గురువారం మినహా, రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య మెరుగైన కనెక్టివిటీని అందించనుంది. రైలు నంబర్ 20707 ట్రైన్ సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ నుంచి ఉదయం 05:05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 01:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మరో రైలు నంబర్ 20708 ట్రైన్ విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 02:35 గంటలకు బయలుదేరి రాత్రి 11:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ వందే భారత్ రైలుతో పాటుగా 55 వన్ స్టేషన్`వన్ ప్రొడక్ట్ స్టాల్స్, 3 పీఎం గతిశక్తి కార్గో టెర్మినల్స్, 4 గూడ్స్ షెడ్స్, ఒక పీఎం జన్‌ఔషధీ కేంద్రం, 2 రైల్ కోచ్ రెస్టారెంట్లను ప్రధాని ప్రారంభించనున్నారు. దీంతోపాటు కాజీపేట్ బల్లార్షా, కాజీపేట్ విజయవాడ మధ్యన నిర్మిస్తున్న మూడో లైన్‌లో రెండు మార్గాల్లోని రెండు సెక్షన్లలో పూర్తయిన ట్రాక్‌లను ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే విజయం

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, మార్చి 11 (నిఘా న్యూస్):** పార్లమెంట్,ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసినా కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి అక్రమాలతో నిండిందని అందుకే మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ నీ జిల్లా ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించడం దానికి నిదర్శనం అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం చేసిందని ప్రాజెక్టుల విషయంలో వివక్ష చూపారన్నారు.కమీషన్ల పేరిట ప్రజాధనం లూటీ చేశారన్నారు.ఇక సర్పంచ్,ఎంపీటీసి,జెడ్పీటీలను పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి అనేదే లేకుండా పోయిందని అన్నారు.రాబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

## త్వరలో ప్రతి ఇంటికి నీటి సరఫరా



**పహాడీషరీఫ్, మార్చి 11 (నిఘా న్యూస్):** వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఒకటవ వార్డు కౌన్సిలర్ హసన్ షా అన్నారు.జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఫేస్-2 మిషన్ భగీరథ పనుల్లో భాగంగా పైపులైన్ పనులను ఏర్పాటు చేస్తున్నారు.పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయించి ప్రజలకు ఈ వేసవిలో నీటి సమస్యలు రాకుండా చూస్తానన్నారు. వార్డులో ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## చందర్ కుటుంబానికి సాయం



**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి సేవ సంస్థ ద్వారా ఆరోగ్యరీత్యా ఇబ్బంది పడుతున్న చందర్ కుటుంబానికి ఒక నెల సరిపోయే రేషన్, ఆర్థిక సహాయాన్ని సేవా సంస్థ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి సేవా సంస్థ ద్వారా ఇప్పటి వరకు వేలాది మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు ప్రతి కాలనీలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ముఖ్యంగా వికలాంగులకు వీల్ చైర్లను, వృద్ధులకు వితంతువులకు చీరల పంపిణి, బిసి,ఎస్టి హాస్టల్లో ట్రస్టు ద్వారా సహాయం అందజేసినట్లు ఆయన వివరించారు.

## శివాజీ పార్కును ప్రారంభించిన నగర మేయర్



**విశాఖపట్నం, మార్చి 11 (నిఘా న్యూస్):** నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పనే ధ్యేయంగా విశాఖ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె 3 వ జోన్ వార్డు పరిధిలోని శివాజీ పార్క్ ఆధునీకరణ కొరకు సుమారు 1.53 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన శివాజీ పార్కును పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, కార్పొరేటర్ గేదెల లావణ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదంకోసం విశాఖ నగరంలో పార్కులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. శివాజీ పార్కు సుమారు 1.53 కోట్ల రూపాయలతో వాటర్ ఫౌంటైన్ లు, మోడరన్ లైటింగ్, ఎంట్రన్స్ బీటీ రోడ్డు, ఎలివేషన్,ఓపెన్‌యాంపీ థియేటర్, మరుగుదొడ్ల ఆధునీకరణ, సెంట్రల్ ప్లాజా, శివాజీ విగ్రహంతో పాటు పలు ఫౌంటైన్ లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడమైనదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దామని, ప్రతి వార్డులో ప్రజలు ఆహ్లాదం కోసం పార్కులను జివిఎంసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో పాటు వైఎస్‌ఆర్సిపి నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**అంబర్ పేట, మార్చి 11 (నిఘా న్యూస్):** హిమాయత్ నగర్ తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఇద్దరు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, 33 మందికి షాదీ ముబారక్ చెక్కులను అందచేశారు. అనంతరం అంబర్ పేట తహసిల్దార్ కార్యాలయంలో 10 మందికి కళ్యాణ లక్ష్మీ, 43 మందికి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమా రమేష్, విజయ్ కుమార్ గౌడ్, ఎమ్మార్వోలు సంధ్యారాణి, వీరా బాయి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు తగ్గించాలని సిపిఎం, బిఆర్ఎస్ ధర్నా

- ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలి
- ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రివైజ్ చేస్తాం
- వైరా మున్సిపల్ కమీషనర్ వేణు హామీ



**వైరా, మార్చి 11 (నిఘా న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు భారం తగ్గించాలని, నిర్మాణం మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయాలని, ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని, తెల్ల రేషన్ కార్డులు లేని పేద మధ్య తరగతి కుటుంబాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు నుంచి ప్రదర్శన నిర్వహించి, మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ పరిధిలో లేని విధంగా వైరా మున్సిపాలిటీలో ఇంటి పన్నులు భారీగా పెంచి బలవంతంగా వసూలు చేయడం సరికాదని అన్నారు. రెండు గదులు, రేకులు ఇంటికి వేలాది రూపాయలు వసూలు చేయడం, మున్సిపాలిటీ పాలకవర్గంతో చర్చ లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం భవన్ యాప్ ద్వారా ఇంటి పన్నులు నిర్ణయం చేయడం వలన అధిక భారం పడిన ప్రజలు వందలాదిమంది రోజు మునిసిపాలిటీ, చైర్మన్, కమీషనర్, అధికారులు దగ్గరకు వచ్చి విన్నవించినా మా చేతుల్లో లేదని పన్నులు వసూలు చేయడం సరికాదని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు భారం తగ్గించే వరకు ఉద్యమం కొనసాగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా పోరాటంలో కలిసి రావాలని బొంతు రాంబాబు, కట్టా కృష్ణార్జునరావు ముళ్ళపాటి సీతారాములు పిలుపు నిచ్చారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో శాసనసభ ఎన్నికలు ముందు నిర్మాణం చేపట్టి మధ్యలో నిలుపుదల చేసిన సిసి రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉన్న రోడ్డు తోవ్వి కంకర రాళ్ళ పోయడం వల్ల ప్రజలు నడవలేని స్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ప్రకారం ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెల్ల రేషన్ కార్డ్ లేనివారికి కూడా వర్తింపజేయాలని కోరారు. వైరా మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద సిపిఎం, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన చేయడంతో విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ కమీషనర్ వేణు ధర్నా వద్దకు వచ్చి మున్సిపాలిటీ పాలక వర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత ఇంటి పన్నులు రివైజ్ చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వర రావు, దారెల్లి పవిత్రా కుమారి, తడికమల్ల నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాదినేని దుర్గా ప్రసాద్, సిపిఎం వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, నాయకులు మచ్చా మణి, చింతనిప్పు చలపతిరావు, గుడిమెట్ల రజిత, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, రాచబంటి బత్తిరన్న, తూము సుధాకర్, బాజోజు రమణ, గుడిమెట్ల మోహన్ రావు, మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తమరావు, గంటా ప్రసాద్, ఒర్సు సితరాములు, తోట కృష్ణవేణి, పాపగంటి రాంబాబు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, వడ్లమూడి మధు, చిత్తూరు మురళి, షేక్ నాగుల్ పాషా, మైఖేల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పులివర్తికి ఒక్క అవకాశం ఇవ్వండి

### తెలుగుదేశం అభ్యర్థి సోదరి ధనలక్ష్మి



**చంద్రగిరి, మార్చ్ 11 (నిఘా న్యూస్):** నియోజకవర్గం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి పాకాల మండల మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి, నందీశ్వరిలు మాట్లాడుతూ ఇంటింటి కార్యక్రమంలో ప్రజల ఆదరణ చూస్తుంటే ఖచ్చితంగా పులివర్తి నాని జయం సాధిస్తారని భరోసా కల్పిస్తున్నారని అన్నారు.బాబు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ,18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు1500 రూపాయలు,తల్లికి వందనం ఏడాదికి15 వేల రూపాయలు, అన్నదాతకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు,ప్రతినిరుద్యోగికి యువగలం నిధి కింద నెలకు మూడు వేల రూపాయలు అందిస్తారని తెలిపారు. బీసీలకు రక్షణ చట్టం,ఇంటింటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటేసి,చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నానిని గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు,పాల్గొన్నారు.

# ప్రజ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం



**నాగార్జునసాగర్, మార్చ్ 11 (నిఘా న్యూస్):** సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఎం పార్టీ పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బా రామచంద్రయ్య,కెవిపిఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున తెలిపారు. సోమవారం నాగార్జునసాగర్ పైలాన్ శాఖ సిపిఎం పార్టీ సమావేశాన్ని సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే బషీర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగర్జున మాట్లాడుతూ నాగార్జునసాగర్ లో ఉన్న స్థానిక సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంపోరాటాలునిర్వహించాలనిఅన్నారు.ముఖ్యంగా నాగార్జునసాగర్ లో కృష్ణానది దగ్గరే ఉన్న గుప్పెడు తాగునీరు దొరకక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా రైతులు సాగుచేసుకుంటున్న పంటలకు నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోయి నష్టాల్లో కూరుకు పోయారని పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ వేసవి కాలంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు గురికాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం సిపిఎం పార్టీ పైలాన్ శాఖను ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ సభ్యులు పాప బత్తిని ఆనంద్ పాల్,బండారి వెంకటేశ్వర్లు,బండారి రోశయ్య, బండారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే బషీర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాగార్జునసాగర్ పైలాన్ శాఖ సిపిఎం పార్టీ కార్యదర్శిగా బత్తుల గోవింద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సహాయ కార్యదర్శిగా ఎండి యూసఫ్ ఎన్నికయ్యారు.

# సాగర్ జలాలతో.. పాలేరు చెరువులను నింపాలి

### సాగు తాగునీరు అందించాలి

### న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల



**పాలేరు, మార్చి 11 (నిఘా న్యూస్):** సాగర్ జలాల ద్వారా పాలేరు చెరువు నింపి నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో భక్త రామదాసు ద్వారా అన్ని చెరువులను నింపాలని, అదేవిధంగా మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు త్రాగు నీరు, సాగు నీరు అందించాలని తిరుమలాయపాలెం మండల నాయబ్ తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రైతాంగం మొత్తం అప్పులు చేసి యాసంగి పంటలు పండిస్తున్నారని వరి పంటా పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఉన్నదని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం సాగర్ జలాల ద్వారా పాలేరు చెరువును నింపాలని ఆ నీటిని భక్త రామదాసు ద్వారా మండలంలో అన్ని చెరువులను నింపి పంటలకు నీరు అందించాలని వారు అన్నారు. బచ్చోడు, హస్నాబాద్, జూపెడ, కాకరవాయి, పిండిప్రోలు, కొక్కిరేణి, ఎదుళ్ళ చెరువు తదితర అన్ని గ్రామాల చెరువులకు నీరు అందించాలని వారు కోరారు. వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి రానున్న వేసవి నెలలలో ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం వలన ప్రజలకు తాగునీరుకి ఇబ్బందిగా ఉండబోతుందని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం సాగర్ జలాల ద్వారా పాలేరు చెరువుల నుండి మండల రైతాంగాన్ని ప్రజలను ఆదుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి,పోలేపొంగు నాగయ్య, శ్రీనివాసరెడ్డి, సూరబోయిన మలుసూర్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాముడినే మోసం చేసిన కేసీఆర్: మంత్రి పొంగులేటి



**భద్రాచలం/మణుగూరు, మర్చి 11 (నిఘా న్యూస్):** గత పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారని, డబుల్ బెడ్రూం బొమ్మకే పరిమితమైందని మాజీ సీఎం కేసీఆర్ ను ఉద్దేశించి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో జరిగిన సభల్లో పొంగులేటి మాట్లాడారు. రాష్ట్రాన్ని రూ. 7లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన గత ప్రభుత్వం భద్రాద్రి రాముడికి రూ. 100కోట్లు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదో గ్యారంటీగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తామని తెలిపారు. దళిత, గిరిజనులకు రూ. 6 లక్షల చొప్పున, మిగిలిన వారికి రూ. 5 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి ఇస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2.90 లక్షల డబుల్ బెడ్రూం ఇళ్ల టెండర్లు పిలిచి 1.49 లక్షలు మాత్రమే నిర్మించి, కేవలం 90వేలు మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేసిందన్నారు. గత ప్రభుత్వంలాగా పింక్ కండువాలకే కాకుండా, గ్రామసభలు నిర్వహించి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఈ సభల్లో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, మట్టా రాగమయి, రాంచందర్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య, పువ్వాళ్ల దుర్గాప్రసాద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి బొర్రా రాజశేఖర్ మువ్వా విజయ బాబు, తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో మహిళ దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సాయిరామ్ కాలనీ రెడ్డి మహిళా సమైక్య అద్వర్యం లో లక్ష్మీనారాయణ కాలనీ తదితర ప్రాంతాలలో జరిగిన వేడుకలలో రజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సునీత సువర్ణ ప్రమోద రామ ప్రేమలత మమతా ఉమా రాణి అనిత రాణి, జోతి చంద్ర కళ ,రజిత అరుణ వినోద ,లూకాస్ ,దేవి రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి, వి నాగలక్ష్మి ,పి పుష్ప ఉష, శిరీష జయ, వినోద గీతారెడ్డి, పుష్పావతి, ఝాన్సీ, అజిత వరలక్ష్మి, బాలమణి, సుశీల ఆదిలక్ష్మి, స్వాతి, స్వప్న, పద్మశ్రీ, లావణ్య, అనిత, లూర్దు మేరీ జానకమ్మ దివ్య, పి.సుధాకర్, జకీర్, సురేందర్ రెడ్డి నిరంజన్ రావు, వి.ప్రసాద్, పెద్ద వెంకటరెడ్డి అరవింద్ మీసాల రాములు, కేశవరెడ్డి పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వినియోగంపై అవగాహన



**నాగార్జున సాగర్, మార్చి 11 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఐదవ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల వినియోగంపై మహిళలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడీ సూపర్వైజర్ గౌషాబేగం మాట్లాడుతూ చిరుధాన్యాలు వాటిలోని రకాలు, వాటిని ఉపయోగించే విధానం, వాటిని ఉపయోగించడంలో లభ్యం అయ్యే పోషక విలువల గురించి సమావేశానికి హాజరైన మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుదర్శనమ్మ, ఆయా పిచ్చమ్మ, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల పాలైన కురుమలు

- గొర్రెల కోసం అప్పులు తెచ్చి డిడిలు కట్టారు
- గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టాలి
- కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన కడారి




**కరీంనగర్, మార్చ్ 11 (నిఘా న్యూస్):** ప్రజావాణిలో కరీంనగర్ కలెక్టర్ కు రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని, జిల్లాలో వేలాది మంది గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సభ్యులు లక్షలాది రూపాయలు వడ్డీకి తెచ్చి కలెక్టర్ ఖాతాలో జమ చేయటం జరిగినది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన సంవత్సరాల కొద్ది గొర్రెల పంపిణి కార్యక్రమము ఆలస్యమై అప్పులపాలైనారని వినతి పత్రం ఇచ్చిన కురుమ జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కడారి అయిలయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య, మండల కురుమ సంఘం అధ్యక్షులు కడారి వీరయ్య జిల్లా కురుమ సంఘం పంచాయతీ విభాగం అధ్యక్షులు కోరే గట్టయ్య నాయకులు కచ్చు లింగయ్య పెద్దిగారి మహేష్ మొగుళ్ళ కొమురయ్య వెలుముల శేఖర్ మ్యాకల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**మేడ్చల్, మార్చి 11 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 22 శాతం పిఆర్సి ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా మరియు బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞత గా సోమవారం ఉమ్మడి మేడ్చల్ మండలం బస్సు డిపో ఎదురుగా వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడ్చల్ మండల్ మున్సిపాలిటీ మండల్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శిలు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఓబీసీ సెల్, ఎసి సెల్, మైనారిటీ,సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నాచారం, మార్చి 11 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్లో కోటి 14 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.నాచారం విలేజ్లో ఇదివరకే జి ప్లస్ వన్ కొత్తగా నిర్మించిన వార్డు కార్యాలయం పై రెండు అదనపు ఫ్లోర్ల నిర్మాణానికి 54 లక్షల రూపాయలు, నాచారం ఓల్డ్ విలేజ్లో మిగిలిన భూగర్భ డ్రైనేజీ పనులకు 50 లక్షల రూపాయలతో అలాగే రాఘవేంద్ర నగర్ లోని ఒక ఓపెన్ డ్రైన్ స్థానంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు పనులకు శంకుస్థాపన చేశారు. డివిజన్ లో ప్రధానంగా దోమల సమస్య కూడా తొందర్లో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సంతోష్ ,డీజీఎం సతీష్, కాప్రా సర్కిల్ ఈ ఈ హరిలాల్, డి ఈ రూప, ఏఈ లింగారావు మరియు నాచారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనూహ్య రెడ్డి



**వెంగళరావు నగర్, మార్చి 11 (నిఘా న్యూస్):** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం అని బీజేపీ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ అనూహ్య రెడ్డి అన్నారు. నూట నలభై కోట్ల భారతీయులు అందరూ నా కుటుంబ సభ్యులు అన్న మోదీ నినాదానికి మద్దతు పలుకుతూ సోమవారం వెంగళరావు నగర్ డివిజన్ లోని వెల్లంకి ఫుడ్స్ దగ్గర నేను మోదీ కుటుంభం సభ్యుడినే అనే కార్యక్రమం అనూహ్యరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మోడీకి మద్దతు తెలుపుతున్న పోస్టర్లను చేతబూని భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ తో పాటు మహిళా మోర్చా కార్యకర్తలు ఈ పాల్గొని విజయవంతం చేసారు.

## సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులుగా ప్రభాకర్



**ఏటూరు నాగారం, మార్చి 11 (నిఘా న్యూస్):** జిల్లాలోని ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల సాయిబాబా ఆలయ మందిరంనకు సోమవారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా పర్వతాల కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా గంజి రమేష్, ప్రచార కార్యదర్శిగా లక్ష్మణ్, ఎన్నుకున్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుదర్శన్ శర్మ,మెరుగు సత్యం, జాస్తి శ్రీకాంత్, అటికే కృష్ణ, తాడూరి రఘు, గాడి చర్ల కృష్ణ,బట్టు రమేష్, సత్యనారాయణ నూతి రమేష్,గౌరీ శంకర్, దీన బాంధవ స్వామి వెంకన్న, పోగు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి



**విశాఖపట్నం, మార్చి 11 (నిఘా న్యూస్):** విశాఖ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పక పాటించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ జిల్లా అధికారులు ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల అయ్యే అవకాశం ఉందన్నారు.నోటిఫికేషన్ జారీ అయిన క్షణము నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతి అధికారి గుర్తించాలని స్పష్టం చేశారు.

# బడంగ్పేట్ లో ఓబీసీ మోర్చా సమావేశం



**పహాడీషరీఫ్, మార్చి 11 (నిఘా న్యూస్):** విశ్వకర్మ పథకంతో పేదలు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఓబిసి ఇంచార్జ్, స్థానిక మాజీ కౌన్సిలర్ ఊరంకి వేణు కుమార్ గౌడ్ అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ వార్డ్ రంగనాయకుల కాలనీలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా సామూహిక సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి ప్రారంభించిన విశ్వకర్మ పథకం గురించి వెనుక బడినటువంటి కులాల వారికి ఈ పథకం ఎంతో సహకారంగా ఉంటుందని ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని అలాగే ఈ పథకం నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఓబిసి ఇంచార్జి, స్థానిక మాజీ కౌన్సిలర్ ఊరంకి వేణు కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ కాలనీలో చాలా మంది నిరుపేదలు ఉన్నారని వారికి ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.త్వరలోనే ఒక క్యాంపు ఏర్పాటు చేసి అందరికీ అప్లై చేసుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు.మన ప్రధానమంత్రి ఇలాంటివి చాలా వినూతమైన కార్యక్రమాలు చేస్తున్నారని అలాగే వీటిని అన్నింటిని మనము వినియోగించుకోవాలని కోరారు.మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్ప,ఓబిసి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి సార కుమార్,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దద్దుల లక్ష్మీనారాయణ, సారా కుమార్ ఓబిసి రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ నరసింహ గౌడ్, ఓ బి సి మోర్చా జిల్లా అధికార ప్రతినిధి,శ్రీశైలం యాదవ్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# టీఎస్ సీఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్, మార్చి 11 (నిఘా న్యూస్):** తలసేమియా సికిల్ సెల్ సొసైటీ(టీఎస్ సీఎస్) సోమవారం హైదరాబాద్లోని గుడిమల్కాపూర్లోని కింగ్స్ ప్యాలెస్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. రక్తదాన శిబిరాన్ని అక్బరుద్దీన్ ఒవైసీ, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యేతో పాటు పలువురు సందర్శించారు. అబు ఐమల్, టీఎస్ సీఎస్ అంకితమైన సిబ్బంది విరాళం శిబిరంలో పాల్గొన్నారు. ఇక్కడ సేకరించిన రక్త యూనిట్లు తలసేమియా రోగుల కోసం, ప్రతి 15 రోజులకు రక్తం అవసరమయ్యే రక్తం మరియు క్యాన్సర్ రోగులకు కూడా అందించబడుతుంది. టీఎస్ సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ అక్బరుద్దీన్ ఒవైసీ, ఇతర అతిథులకు, తెలంగాణలో తలసేమియా పరిస్థితి గురించి, తలసేమియా రోగులకు రక్తం ఎక్కించడానికి రక్తదాతలు ముందుకు రావాల్సిన అవసరం గురించి వివరించారు. రత్నావళి కొత్తపల్లి, టీఎస్ సీఎస్ వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ సుమన్ జైన్, సీఈఓ ఎంఏ.అలీమ్ బేగ్, టీఎస్ సీఎస్ జాయింట్ సెక్రటరీ కూడా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో 1050 బ్లడ్ యూనిట్లు సేకరించారు. సేకరించిన రక్తం నిర్ణీత వ్యవధిలో రక్తమార్పిడి అవసరమైన రోగులకు ఉపయోగించ బడుతుందన్నారు. తలసేమియా మేజర్ పిల్లలు పుట్టకుండా సహాయం చేయడానికి ప్రతి గర్భిణీ స్త్రీకి తప్పనిసరి ప్రసవానంతర పరీక్ష-హెచ్ బీఏ-2 కోసం జీవో విడుదల చేయడంలో సహాయం చేయాలని టీఎస్ సీఎస్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసింది.

# కేటీఆర్ కు బిజెపి నేతల హెచ్చరిక

### బండిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**గంభీరావుపేట, మార్చి 11 (నిఘా న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని గంభీరావుపేట మండలాధ్యక్షుడు గంట అశోక్ మండిపడ్డారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కు సవాల్ విసిరుడు కాదు మేమే మీకు సవాల్ విసిరుతున్నామని మీరు గంభీరావుపేటలో ఏం అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలంలో ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు మొండిచేయి చూపించారని, కాలేశ్వరం తొమ్మిదవ ప్యాకేజీకి,ఎగనామం పెట్టారన్నారు. మండల కేంద్రంలో రోడ్డు వెడల్పును కూడా పూర్తి చేయలేదని, గంభీరావుపేట లింగన్నపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తుంగలో తొక్కారని, కొత్త పెళ్లికి సంబంధించిన డబల్ రోడ్డు ఎందుకు పూర్తి చేయలేదు సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులని చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి అయినటువంటి బోయిన్పల్లి వినోద్ కుమార్ లాగా మా బండి సంజయ్ భూదాన భూములను కబ్జా చేయలేదని ఆరోపించారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే కాదు ప్రజలు కూడా మిమ్మల్ని గ్రామాల్లోకి రాకుండా ఎదురు తిరుగుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంట అశోక్, ఉపాధ్యక్షులు యలేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్, యువ మోర్చా అధ్యక్షులు విగ్నేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పర్శ గౌడ్, మాజీ వార్డు సభ్యులు రాజిరెడ్డి, నాయకులు నాగరాజు గౌడ్, రాజు గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబిల్ పూర్ లో జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ





### ఎంఆర్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**మేడ్చల్, మార్చి 11 (నిఘా న్యూస్):** నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కొనియాడారు. ఆదివారం రాత్రి మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రతినిధిగా ఉప ప్రధానిగా రక్షణ మంత్రిగా ఎన్నో అత్యున్నతమైన పదవులకువన్నెతెచ్చినస్ఫూర్తి దాయకమైన నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ఆయన కొని యాడారు. చదువు ద్వారా మాత్రమే దళితులు, గిరిజనులు, నిమ్న జాతులు వారు బాగు పడతారని బాబు జగ్జీవన్‌రామ్ సూచించారన్నారు. జగ్జీవన్‌రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ ఎంపీపీ రజిత రాజ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గీత భాగ్యరెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరావు, మాజీ ఉపసర్పంచ్ గోశిక అశోక్ ,మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, ఎండి ఆరిఫ్ పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి నూతనకల్ మాజీ సర్పంచ్ కవిత జీవన్, మాజీ ఆయకట్ట చైర్మన్ కొమ్ము నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలి

### సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



**పాలేరు, మార్చి 11 (నిఘా న్యూస్):** పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం లో సోమవారం పద్మనాభల పుల్లయ్య భవనంలో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం దొండేటి నిర్మల అధ్యక్షతన జరిగింది. సమావేశానికీ ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్వహించే పథకాలలో తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి కావటం వల్ల రేషన్ కార్డు రాని పేదలు, ప్రభుత్వ పథకాలలో నష్టపోతున్నారని, కావున ఇప్పటికైనా ప్రభుత్వం గమనించి వెంటనే తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన అన్నారు. రేషన్ కార్డు వచ్చేవరకు ఆరు గ్యారంటీల స్కీముల్లో వాళ్ళ కుటుంబంలో ఉన్నటువంటి రేషన్ కార్డులను వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గత పాలకులు తొమ్మిది సంవత్సరాల నుంచి ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయక పోవడంతో కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకున్న వేలాది మంది ప్రజలు ఉన్నారని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తల్లూరి నాగేశ్వరరావు సిపిఎం శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి రామనబోయిన రవి పప్పుల ప్రసాద్ పప్పుల ఉపేందర్ మడికంటి వెంకన్న పంజా సైదులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్

### ఎంపీటీసీ అజయ్ పాల్ రెడ్డి



**ధర్మపురి, మార్చి 11 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా ఆరు గ్యారంటీలో నాలుగోది గృహ జ్యోతి పథకం స్థానిక ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు గృహవిద్యుత్ కనెక్షన్ వినియోగదారులకు 200 యూనిట్ల మాఫీ జీరో రసీదును డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి, పత్తిపాక-నర్సింగాపూర్ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డితో కలిసి విద్యుత్ శాఖ ఏ.ఈ ఎండి ఖాసిం ఇంటి వద్ద లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ మెన్ పవన్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని కనకయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు బద్దం గంగారెడ్డి, కార్యనిర్వ అధ్యక్షులు స్వర్గం భూమేష్,కొమ్ముల తిరుపతిరెడ్డి,అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌కు 2.3 కోట్ల నిధులు మంజూరు

### ఉప్పల్ ప్రధాన రహదారిపై వరదనీటి సమస్యకు పరిష్కారం



**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉప్పల్ ప్రధాన రహదారిలో నీటి నిల్వల సమస్య పరిష్కారం కోసం రూ.2.30 కోట్ల నిధులను కేటాయించినట్టుగా తెలిపారు. ఉప్పల్‌లోని ప్రధాన రహదారిపై సబ్ స్టేషన్ నుంచి ప్రెస్ క్లబ్ వరకు, ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని ఆదిత్య ఆస్పత్రి ప్రాంతంలో రోడ్డుపై వర్షపు నీటి నిల్వలతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టుగా చెప్పారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి ఆదిత్య ఆస్పత్రి ప్రాంతంలో పనులకు రూ.1.50 కోట్లు, సబ్ స్టేషన్ ప్రాంతంలో పనులకు మరో రూ.80 లక్షల నిధులను కేటాయించినట్టుగా తెలిపారు.

## మేమంతా మోడీ కుటుంబ సభ్యులం



**బాగ్ అంబర్ పేట్, మార్చి 11 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ డిడి కాలనీ జలమండలి కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు 'నేను మోడీ కుటుంబ సభ్యుడనే-మేమంతా మోడీ కుటుంబ సభ్యులమంటూ 'ప్లే కార్డులను ప్రదర్శించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు మాట్లాడుతూ పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీకి కుటుంబం లేదని ఒక్క మాటతో భారతదేశ మొత్తం మేమంతా మోడీ కుటుంబ సభ్యులమంటూ ఆయనకు అండగా నిలుస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల తెలివి తక్కువ మాటలకు ఇది చెంపపెట్టు లాంటిదని ఆయన పేర్కొన్నారు. డివిజన్ బిజెపి అధ్యక్షుడు చుక్క జగన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దత్తు ముదిరాజ్, హరి చరణ్, పాండురంగయ్య, ఎడెల్లి భాస్కర్, వెంకట్ గౌడ్, విజయ శేఖర్, రామ్ రెడ్డి, సాయన్న, ఇంద్రారెడ్డి, వీణ హెగ్డేజర్, సురేష్ గౌడ్, హరి నాయక్, రవికాంత్, శివరావు, షరీఫ్, శివమూర్తి, రాములు యాదవ్, బట్టర్,సుధాకర్ రావుల జగన్ రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

### బ్లడ్ డోనర్స్ సేవలు

### అభినందనీయం: ఎస్ఐ కృష్ణ ప్రసాద్



**ఏటూరు నాగారం, మార్చి 11 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ముళ్లకట్ట గ్రామం నకు చెందిన చింత మోహన్ రావుకు బైక్ ఆక్సిడెంట్ జరిగి కాలు చెయి విరగటం జరిగినది. కాగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి స్థితి గతులను గమనించిన ఏటూరు నాగారం బ్లడ్ డోనర్స్ దాతల సహాయం ద్వారా 35 వేలు రూపాయలు సేకరించి, వారి కుటుంబ సభ్యులకు ఏటూరు నాగారం ఎస్సై ఆధ్వర్యంలో చెక్కు అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా నిలుస్తున్న బ్లడ్ డోనర్స్ ను అభిందించినారు. అంతేకాకుండా ఇలాంటి సేవ కార్యక్రమాలు మునుముందు చేస్తూ ఉండాలని, ఆపదలో ఉన్న, నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్న సంస్థలకు మా శాఖ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, మెరుగు హరీష్, కునూరు మహేష్ గౌడ్, గండపల్లి నర్సయ్య, పెంటి భరత్, ఎట్టి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ చైర్మన్ కు సన్మానం



**భువనగిరి, మార్చి 11 (నిఘా న్యూస్):** భువనగిరి మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన భువనగిరి మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు కి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా కార్యదర్శి మచ్చ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కష్టపడి పార్టీలో పనిచేసినందుకు మన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఒక మంచి నిర్ణయం తీసుకొని వెంకటేశ్వర్లు చైర్మన్ గా చేయడం హర్షణీయం కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా చిత్తశుద్ధితో పని చేస్తే వారికి సరైన గౌరవం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుపాలకూర్ల వెంకటేశం జమీర్ ఖాన్. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో.. మహిళా దినోత్సవ వేడుకలు



**అడ్డగూడూరు, మార్చి 7 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. మహిళా దినోత్సవ వేడుకలలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొని మహిళా దినోత్సవం జరుపుకొని మహిళల సాధికారత గురించి మహిళ హక్కుల గురించి లింగ వివక్షత గురించి తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఎంపీటీసీ భారతమ్మ, అంగన్వాడి టీచర్లు పూలపెల్లిరాములమ్మ, పెగడపల్లి సోమనాగేశ్వరి, బండారి మల్లమ్మ, ఆయాలు విజయ, జయమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో జింక మృతి



**గంభీరావుపేట, మార్చి 11 (నిఘా న్యూస్):** వనం విడిచి జనంలోకి వచ్చిన జింకను చాకచక్యంగా ప్రాణాలతో అధికారులు స్థానికులు కలిసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండలం దోసల గూడెం కాలనీలో జింకను వీధి కుక్కలు వెంబడించడంతో గాయాల పాలైన జింక ఓ ఇంట్లో ప్రవేశించింది. స్థానిక యువకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఎస్ఐ రామ్మోహన్, ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు.ఫారెస్ట్ అధికారులు మంజుల రమేష్,స్థానికులు జింకను చాకచక్యంగా ప్రాణాలతో పట్టుకున్నారు. వైద్య పరీక్షల కోసం కరీంనగర్ లోని డీర్ పార్కుకు తరలిస్తుండగా మార్గమధ్యలో గాయాల పాలైన జింక మృతి చెందిందని, పోస్టుమార్టం అనంతరం ఖననం చేయడం జరిగిందని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అంజలి తెలిపారు.

## ఐటీ కారిడార్ లో.. పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**ఘట్ కేసర్, మార్చి (నిఘా న్యూస్):** త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా సోమవారం పోచారం ఐటీ కారిడార్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోచారం ఐటీసీ పోలీసులు అన్నోజిగూడ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ, ఎల్ఐజీ కాలనీ, సంస్కృతి టౌన్ షిప్ లలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తమ ఓటును ఎవరికి భయపడ కుండా నిర్భయంగా తాను అనుకున్న అభ్యర్థికి వేసుకోవచ్చు అని ఇన్ స్పెక్టర్ రాజు వర్మ తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరిని చైతన్య పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర సాయుధ బలగాలతో కలిసి నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగార్జున రెడ్డి, కృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

### హాజరైన కార్పొరేటర్లు బన్నాల గీత బండారి శ్రీవాణి, కక్కిరేణి చేతన, శాంతి, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, శాంతి, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డిలతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లడుతూ ఉప్పల్ సర్కిల్ పరిధిలోని 134 మందికి కళ్యాణాలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద మొత్తం కోటి 34లక్షల15, 544 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.పేదల ఇండ్లలో జరుగుతున్న పెండ్లిళ్లకు ఆడపడుచు కట్నంగా కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్ లు నేరుగా తమ చెంతకే చేరుతుండడంతో నారి లోకం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాణి రెడ్డి, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, హబ్సిగూడ కార్పొరేటర్ చేతన, నాచారం కార్పొరేటర్ శాంతి మీర్పేట్ కార్పొరేటర్ ప్రభుదాస్, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, ఎదుల్ల కొండల్ రెడ్డి కొక్కొండ జగన్ శ్యామ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ అమలు చెయ్యాలి

- మెదక్ ఎంపీ అభ్యర్థి
- తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్



**సంగారెడ్డి, మార్చ్ 11 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో బాగంగా ఆరు గ్యారెంటీ లను తుచా తప్పకుండా అమలు చేయాలని వంద రోజుల్లో అమలు చేస్తామని ఇప్పటికి అమలు పరుచలేదని తెలంగాణ రాష్ట్ర ప్రజాశక్తి రాష్ట్ర అధ్యక్షులు దొండ్ల వెంకట్ అన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ ఇంకా మొదలు పెట్టలేదన్నారు. ఒక ఎకరం నుంచి నాలుగు ఎకరాల వరకు చేశామని చెప్పటం దారుణమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ అవుతుందని రైతులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. బిఅర్ స్ ప్రభుత్వంలో మాయ మాటలు చెప్పి మోసం చేసిందనీ అన్నారు.ఎన్నికల కోడ్ రాక ముందే రుణమాఫీ చెయ్యాల డిమాండ్ చేశారు. రైతు భందు పడని వీళ్ళు రాష్ట్రంలో ఇంకా చాలా మంది ఉన్నరన్నారు. ప్రజాపాలన లో ధరఖాస్తు చేసిన చాలా మందికి ఇంకా 200 వందల యూనిట్ వరకు మాఫీ రావడం లేదని అన్నారు.యాద విధిగా కరెంట్ బిల్ వస్తూనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాల వల్ల ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. ఎక్కడ గృహ లక్ష్మి ఊసే లేదు. వెంటనే ప్రతి గృహిణి ఇస్తామన్న రెండు వేల ఐదు వందల రూపాయలు ఈ నెల నుంచే ఇవ్వాలని ప్రజాశక్తి పార్టీ డిమాండ్ చేస్తోందని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాక ముందే అన్ని హామీలు అమలు చేయాలని ఆయన అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి

### ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



**సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 11 (నిఘా న్యూస్):** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే దరకాస్తులు ఆయా శాఖల అధికారులు పరిశీలించి, వేగంగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 23, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 14, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 3, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి 3, చందుర్తి, కోనరావుపేట, తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయాలు, టౌన్ ప్లానింగ్, ఉపాధి కల్పన, సర్వే, డీఆర్డీఓ కార్యాలయాలకు ఒకటి చొప్పున మొత్తం 50 దరఖాస్తులు వచ్చాయి. హెల్ప్ డెస్క్ ఏర్పాటు కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రధాన ద్వారం వద్ద హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. వృద్దులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు సాయం చేసేందుకు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించారు. ప్రజావాణికి వచ్చే వృద్దులు, దివ్యాంగులను వీల్ చైర్ లో కూర్చోబెట్టి దరఖాస్తుకు చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తున్నారు. అలాగే నడవలేని వారికి నడవలేని వారికి మాన్యువల్ ట్రై సైకిల్స్, చెవిటి వారికి వినికిడి యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, జెడ్పీ సీఈఓ ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన హరీష్ రావు

### ఆరు గ్యారంటీల అమలు ఎక్కడ ఆడపిల్లకు తులం బంగారం ఎక్కడ



**తూప్రాన్, మార్చి 11 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణకు మాజీ మంత్రి హరీష్ రావు హాజరైనారు. వెంకటాయపల్లి గ్రామ శివారులో చత్రపతి శివాజీ మహారాజు విగ్రహ ప్రతిష్టాపన వారి చేతుల మీదుగా చేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ఏమైనాయని, డిసెంబర్ మాసంలో ఆరు గ్యారంటీలను అమలు పరుస్తామని అన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడు, ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు పరచలేక చతికిల పడ్డారు. మహిళలకు ఇస్తానన్న సంక్షేమ నిధులు ఎక్కడ అని ఎండ కట్టారు. నేడు వెంకటయ్యపల్లి గ్రామంలో రైతులకు నీరు అందిస్తున్నది కేసీఆర్ యేనని అభివర్ణించారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ లంబ వెంకటమ్మ, యువ నాయకుడు లంబ రమేష్, మండల నాయకులు, కార్యకర్తలు భారీ మొత్తంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తల్లి వెచ్చదనంతో శిశువు ఆరోగ్యం పదిలం

### చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ శిల్పిక రాణి



**తాండూరు, మార్చి 11 (నిఘా న్యూస్):** కిలో 8వందల గ్రాముల కంటే తక్కువ బరువుతో పుట్టిన నవజాత శిశువులకు కంగారు మదర్ కేర్ ప్రక్రియ ద్వారా నవజాత శిశువు బరువు పెంచడం, శిశువు ఆరోగ్య ప్రమాణం పెంచడం జరుగుతుందని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిల్పికరాణి వెల్లడించారు. తక్కువ బరువుతో, నెలలు నిండక ముందే జన్మించిన శిశువులకు కంగారు మదర్ కేర్ అనే సాధారణ ప్రక్రియ ద్వారా శిశువు ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తి ఆధ్వర్యంలో నవజాత శిశువులకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు 24 గంటలు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కంగారు తన పిల్లల్ని తన పొత్తికడుపులో (ప్యాకెట్లో) ఏ విధంగా అయితే భద్రంగా దాచుకుంటుందో అదే మాదిరిగా తల్లి సైతం తన ఛాతికి హత్తుకునేలా శిశువును పడుకోబెడతారు. ఈ ప్రక్రియ ద్వారా నవజాత శిశువు శరీరం వెచ్చగా ఉండడంతో పాటు శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వారు తెలిపారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో కంగారు మదర్ కేర్ ప్రత్యేక విభాగం ఉందని తెలిపారు. ప్రత్యేక కుర్చీలో తల్లిని కూర్చోబెట్టి శిశువు ఛాతిని హత్తుకునే విధంగా, కడుపుకు కడుపు హత్తుకునే విధంగా తల్లికి శిశువును అనుసంధానం చేస్తూ శిశువును పడుకోబెట్టడం జరుగుతుందని తెలిపారు. ఒక్కరోజులో నాలుగు గంటల నుండి, 12 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా తల్లి శిశువు మధ్య అనుబంధం రెట్టింపు అవుతుందని వివరించారు. ఈ ప్రక్రియ సమయంలో తల్లి శిశువుకు జాగ్రత్తగా పాలు పట్టిస్తుందని వివరించారు. శిశువు రెండు కిలోల బరువు పెరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. రోజుకి 15 గ్రాముల నుండి 20 గ్రాముల వరకు బరువు పెరగడం జరుగుతుందని తెలిపారు.ఇది సుమారు పది రోజుల నుండి 30 రోజులలో ఈ ప్రక్రియ పూర్తవుతుందని భరోసా కల్పించారు. శిశువు రెండు కిలోల బరువు పెరిగిన అనంతరం ఆసుపత్రి నుండి వీరికి ఇంటికి పంపించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రపంచ దేశాలలో సైతం కంగారు మదర్ కేర్ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టంగా వివరించారు. రూపాయి ఖర్చు లేకుండా ఈ పద్ధతిన శిశువు ఎదుగుదలతో పాటు అన్ని విధాల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని స్పష్టం చేశారు. చిన్న పిల్లల వైద్య నిపుణులతో పాటు, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. తల్లి లేని నవజాత శిశువులకు తండ్రితో గాని, రక్త సంబంధీకులతో ఈ ప్రక్రియను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. శిశువుకు కలిగే ప్రయోజనాలు తల్లి శరీరం నుండి శిశువుకు వెచ్చదనం అందుతుంది. ఈ వెచ్చదనంతో శిశువు బరువు పెరగడం ప్రక్రియ క్రమంగా ప్రారంభం అవుతుంది. శిశువు శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుందన్నారు. ఈ పద్ధతి ద్వారా రెండు మూడు రోజులలో ఫలితం కనిపిస్తుందని తెలిపారు. శిశువు జీవన ప్రమాణం పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉండడం. శిశువులో తల్లిపాలు త్రాగడం అలవాటు అవుతుంది. స్వతహాగా ఊపిరి తీసుకోవడం జరుగుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. గుండె పరిమాణం మెరుగుపడుతుంది. గుండె స్పందన నియంత్రణలో ఉంటుంది. యుక్త వయసులో మెదడు పనితీరు మెరుగుపడుతుంది. తల్లి శరీర స్పర్శ, వెచ్చదనంతో నవజాత శిశువులో నిద్రను ప్రేరేపిస్తుంది. పసిపిల్లలు ఎంత అధికంగా నిద్రపోతే, అంత త్వరగా పెరుగుతుంటారని వెల్లడించారు. శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. తల్లిలో మనోధైర్యం పెరుగుతుంది. తల్లికి శిశువు పై ప్రేమ బంధం పెరుగుతుంది. తల్లిపాలు వృద్ధి చెందుతాయి. తల్లికి ఒత్తిడి తగ్గుతుంది.

## మల్లన్నను దర్శించుకున్న ఈటల

### వైభవంగా మల్లన్న కళ్యాణం,అగ్ని గుండాలు



**మేడ్చల్, మార్చి 11 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లిలో అంగరంగ వైభంగా జరిపే మల్లన్న కల్యాణానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న భాజపా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మల్లన్న స్వామి కరుణ కటాక్షాలు రాష్ట్ర ప్రజల అందరిపైనా ఉండలని అందరు అయూరు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. దేవాలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బోనాలను ఊరేగింపు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతలతో గ్రామం మార్మోగింది. సాయంత్రం దేవాలయ ఆవరణలో అగ్ని గుండాలు తొక్కే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, కౌన్సిలర్ అమరం సరస్వతి, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, కిషన్ అశోక్, హన్మంత్, మహేష్ బిజెవైయం మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, బిజెవైయం మున్సిపల్ సెక్రటరీ సుంకు నవీన్, బాను ప్రకాష్, నరేందర్, వినోద్, నవీన్, వినయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో... సిసి రోడ్లను ప్రారంభించిన మంత్రి సీతక్క



**తాడ్వాయి, మార్చి 11 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం కేంద్రములో 10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డును, కాటాపూర్ గ్రామం లో మసీద్ ప్రహరీ గోడ, సీసీ రోడ్డు,బీరెల్లి గ్రామములో సీసీ రోడ్డు,వీరా పూర్ గ్రామములో సీసీ రోడ్డు బోరు,పైపు లైన్ రంగా పూర్ గ్రామములో సీసీ రోడ్డును రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ది ప్రజా పాలన అని ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని, ములుగు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరుచుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆర్రెమ్ లచ్చు పటేల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్,మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్,తోపాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల,జిల్లా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## జీరో బిల్లు రానివారు.. ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేయండి

### సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు



**గంభీరావుపేట, మార్చి 11 (నిఘా న్యూస్):** జీరో బిల్ గృహ జ్యోతి పథకానికి అర్హులు కానీ వారు మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన విభాగంలో ధరకాస్తు చేసుకోవాలని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణారావు, ఏఈ ఋషిక తెలిపారు. సెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని సెస్ వినియోగదారులు తెల్ల రేషన్ కార్డు వుండి 200 యూనిట్ లోపల విద్యుత్ వినియోగించిన గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్ రాని వారు ఎవరైనా వున్నట్లయితే తిరిగి ప్రజా పాలనలో ధరకాస్తు చేసుకోవాలన్నారు. తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంటు బిల్లు, ప్రజా పాలన జీరాక్స్ పత్రాలను మండల పరిషత్ లో అందజేయాలన్నారు.

## బూర గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలి

### బిజెపి మండల అధ్యక్షులు సైదులు యాదవ్



**అడ్డగూడూరు, మార్చి 11 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండల కేంద్రము లో బీజేపీ మండల అధ్యక్షులు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో సాధన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల పదాధికారులు బూత్ అధ్యక్షులు మోర్చా నాయకులు పాల్గొన్నారు. నేడు జరగబోయే బూత్ సమ్మేళనం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మీటింగ్ కు లాభార్ది సంపర్క్ అభియాన్ పై చర్చ జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేయడం గ్రామ ముఖ్య కార్యకర్తల ఐదుగురు పేర్లు సేకరించడం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తుంగతుర్తి కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు మండల ఉపాధ్యక్షులు బాల్నే పెద్ద బిక్షం,పూలపల్లి శంకర్ రెడ్డి మద్ది నరేందర్,కిసాన్ మోర్చా అధ్యక్షులు కుమారస్వామి మహిళా మోర్చా అధ్యక్షురాలు కూరాకుల అరుణ తోట అలివేలు యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ముస్కు మధుకర్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తోట ఆంజనేయులు పోరాకుల యాదగిరి చింత యాదగిరి,దబ్బేటి సంజీవ్,కేశ గణేష్. మల్కాపురి వెంకటయ్య. గుండ రమేష్. ఏనుగుల బాలు తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొండపాక మండల తహసిల్దార్, కుకునూరుపల్లి స్టేషన్ హౌస్ అధికారి శ్రీనివాస్ ను సోమవారం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

-కొండపాక, మార్చి 11 (నిఘా న్యూస్):

## మత సామరస్యంతో పండగలు జరుపుకోవాలి

### మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ



**మేడ్చల్, మార్చి 11 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలంలోని ప్రజలందరూ అన్ని మతస్తుల వారు కలిసిమెలిసి మత సామరస్యంతో పండుగలు జరుపుకోవాలని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా సోమవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన హిందూ ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలతో మాట్లాడుతూ రేపటినుండి ప్రారంభమయ్యే రంజాన్ పండుగ మొదలుకొని హెూలీ, శ్రీరామనవమి మొదలైన పండుగలను లో పెట్టుకొని ఎవరు కూడా సోషల్ మీడియాలో వచ్చేటటువంటి ఎలాంటి వదంతులు నమ్మకుండా చట్ట వ్యతిరేక పనులు చేయరాదని తెలిపారు.

## ఉప్పల్ లో బీర్ఎస్ ను వీడుతున్న నేతలు

### కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు



**సైనిక్ పురి, మార్చి 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. కాప్రా సర్కిల్లోని జమ్మిగడ్డ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లీందన్నారు.కార్యక్రమంలో ధన్ పల్ రెడ్డి రాఘవ రెడ్డి ,సీత రామ్ రెడ్డి అల్లూరయ్య పెద్ది సీను పాకాల రాజు వెంకటేశ్వర్ రెడీ పెద్ది నాగరాజ్ బాల్ రెడ్డి గాధం ప్రసాద్ ,భవాని పాల్గొన్నారు.

## అధికారుల కను సన్నల్లో... ఇసుక అక్రమ రవాణా ..?



**ధర్మపురి, మార్చి 11 (నిఘా న్యూస్):** జోరుగా ఇసుక అక్రమ రవాణా, సంబంధిత అధికారులకు భారీగా ముడుపులు అందుతున్నాయా..? ప్రభుత్వ ఆదాయానికి గండి,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధర్మారం మండలంలో అక్రమంగా ఇసుక రవాణా పెద్ద ఎత్తున జరుగుతుంది. ఇసుక మాఫియా ట్రాక్టర్లతో పదుల సంఖ్యలో తరలిస్తున్నారు. ప్రభుత్వ అదాయానికి భారీగా గండి కొడుతున్న పట్టించుకోని అధికారులు,సమయ పాలన లేకుండా రాత్రి, పగలు గ్రామాలలో అతివేగంగా ఇసుక ట్రాక్టర్లు నడుపుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. సామాన్యుడు నడ్డి విరుస్తున్న ఇసుక మాఫియా,ఇప్పటికైనా సంబందించిన అధికారులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## శాంతి భద్రతలకు ప్రజా ప్రతినిధులు సహకరించాలి



**ఘట్ కేసర్, మార్చి 11 (నిఘా న్యూస్):** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం అవసరమని ఘట్ కేసర్ ఇన్ స్పెక్టర్ ఎస్. సైదులు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ రెండవ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఇటీవల ఘట్ కేసర్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.సైదులును సోమవారం కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు విమల, వడ్లకొండ శివయ్య, రెండవ వార్డ్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జనగామ యాదగిరి రావు, మున్సిపల్ జనరల్ సెక్రెటరీ సల్ల శివ, నాయకులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని ప్రభుత్వం అందించాలి: సిపిఎం

**వలిగొండ, మార్చి 11 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో ఎకరానికి 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగింది. వేసవి కాలం ఎక్కువ అవుతుండడంతో పంట పొలాలకు నిరంధక ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నష్టపరిహారం కింద వరి పంట ఎకరానికి 30 వేల రూపాయలు పరిహారాన్ని అందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా వ్యాప్త పిలుపులో భాగంగా వలిగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వేసవికాలం ముదరడంతో రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వరి పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 30 వేల రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు



అదేవిధంగా మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతులందరిని గుర్తించి వెంటనే వారిని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కరువు పై వెంటనే స్పందించాలని సహాయక చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. మంచినీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పశువులకు గొర్రెలకు మేకలకు నీటి సౌకర్యం కల్పించేందుకు నీటి తొట్లను గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి, కల్కూరి రామచందర్, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి,కొండే కిష్టయ్య నాయకులు రేపాక ముత్యాలు, రాధారపు మల్లేశం, పల్సం లింగం, బంధారపు ధనంజయ, దండెం నర్సిరెడ్డి, ఐతరాజు శంకరయ్య,కొండే నర్సింహ,కట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వంలో..

# పేదవాడికి కడుపు నిండా భోజనం

### రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**గోకవరం, మార్చి 11 (నిఘా న్యూస్):** స్థానిక ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదవారికి ఉచిత భోజనం అందిస్తున్న కార్యక్రమంలో భాగంగా సోమవారం కిర్లంపూడి మండలం పాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఆళ్ల అప్పారావు, పాలెం మాజీ సర్పంచ్ కీర్తిశేషులు ఆళ్ల నూకరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆళ్ల రవి కిషోర్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ రద్దుచేసి పేదల నోటి కాడ అన్నం లాక్కున్న జగన్ రెడ్డికి పేదలను మళ్ళీ ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని సిద్ధం సభలంటూ 600 కోట్ల రూపాయల ఖర్చు చేసిన ఈ జగన్ రెడ్డి ఆ డబ్బులతో ఐదు సంవత్సరాలు పేదలకు ఉచితంగా భోజనం పెట్టచ్చని నెహ్రూ అన్నారు. రేపు రాబోయే టిడిపి జనసేన బిజెపి సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ పేదలకు కడుపునిండా అన్నా



క్యాంటీన్ల ద్వారా అన్నం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం పాఠం శెట్టి మురళీకృష్ణ, కొత్త కొండబాబు వేములకొండ జోగారావు,అడబాల కొండబాబు, దాడి సుబ్బారావు పాఠంశెట్టి పాపారావు పోతుల సత్తిబాబు, బద్ది సురేష్, దేగల సత్తిబాబు రాయి సాయి, యల్లమిల్లి సీఎం, తుమ్మల కిషోర్, కింగం రామకృష్ణ, మారిశెట్టి గంగ చేలికాని హరిగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలి: బోళ్ల



**వలిగొండ, మార్చి 11 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల కార్యాలయం సిఎన్ రెడ్డి కాంప్లెక్స్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తారీఖున ఎల్బీ స్టేడియంలో జరిగే బూత్ అధ్యక్షులతో విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు కేంద్ర హెూం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు. మండలంలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల కమిటీ సభ్యులు, మోర్చా కమిటీ సభ్యులు శక్తి కేంద్ర ఇంచార్జిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య సీలోజి శ్రీరాములు కనతాల అశోక్ రెడ్డి నాగెల్లి సుధాకర్ గౌడ్ బంధారపు రాములు, మారోజు అనిల్ కుమార్ ఎలిమినేటి వెంకటేష్ కందుల తానిషా దయ్యాల వెంకటేష్ ,మంద నరసింహ ,రేగురి అమరేందర్, గండికోట హరికృష్ణ, బుంగమట్ల మహేష్, రామచంద్రు, పోలు నాగయ్య లింగం, మందుల నాగరాజు యాస ఆయిల్ రెడ్డి శక్తి కేంద్ర ఇన్చార్జీలు, అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలతో కలుపుగోలు తనం

### మాజీ కౌన్సిలర్ గణేష్ ముదిరాజ్

**బాలాపూర్, మార్చ్ 11 (నిఘా న్యూస్):** క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు స్నేహభావం పెరుగుతుందని మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్ అన్నారు. బడన్గ్ పేట్ కార్పొరేషన్ 14 వ డివిజన్ లోని వీకర్ సెక్షన్ కాలనీ క్రికెట్ ప్రీమియర్ లీగ్ లో గెలిచిన జట్లకు స్పాన్సర్ గా ఉన్న ఆయన బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ లో నాలుగు జట్లు పాల్గొని 7 ఏడు మ్యాచ్ లు ఆధాయని అన్నారు. ఫైనల్ లో విన్నింగ్ జట్టు మధు, వైస్ కెప్టెన్ మస్కూరి రోహిత్ లకు కప్పుతో పాటు పదివేల రూపాయలు నగదు, రన్నర్ అప్ టీం కెప్టెన్ విష్ణు రాజ్ , వైస్ క్యాప్టన్ జగన్ 5 రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడుదారులకు వెళ్లకుండా ఇటువంటి క్రీడా పోటీలలో పాల్గొని మన గ్రామానికి మున్సిపాలిటీకి మన స్టేట్ కి మంచి పేరు తేవాలని అన్నారు. సెలవు దినాలలో యువత క్రీడల్లో పాల్గొనడం వల్ల వారికి మానసికంగా ఒత్తిడి లేకుండా ఉంటుంది ఆరోగ్య సమస్యలు లేకుండా శరీరం సహకరిస్తుందని అన్నారు. క్రీడల కోసం టైం తీసి



యువత పాల్గొనాలని, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వరికుప్పల వెంకటేష్, కుంచేటి సాయిరాం, సోషల్ మీడియా ఇంచార్జ్ సిల్వేరి సాంబశివ, కడారి పెద్దయ్య, మస్కూరి సుధాకర్, మోర కృష్ణ, కుక్కల సదానందం, భాస్కర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రేవంత్ చిత్రపటానికి తోటకూర పాలాభిషేకం

**మేడిపల్లి, మార్చి 11 (నిఘా న్యూస్):** టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 22 శాతం పిఆర్సీ ప్రకటించిన సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు పి ఎం సి పరిధిలోని ఉప్పల్ డిపో వద్ద ఉమ్మడి ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిందని, ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ను అమలు చేసిందన్నారు. ఇప్పుడు తాజాగా టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్ను వాడుకున్నారని, బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. దీనివల్ల ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఘట్కేసర్ మండల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు వార్డ్ మెంబర్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, ఎన్ ఎస్ యు ఐ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా పరికరాలు అందజేత



**నాగార్జున సాగర్, మార్చి 11 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు పైలాన్ కాలనీ మోడల్ ప్రభుత్వ పాఠశాల యందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందచేయటం జరిగింది. స్వచ్ఛంద సేవకులు నాగుల గోపాలకృష్ణ మహారాజుల సేవా సంఘం ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించామని, హిల్ కాలనీ, పైలాన్ కాలనీలో పదవ తరగతి చదువుతున్న 55 మంది విద్యార్థులందరికి పరీక్ష సామాగ్రి అందించటం జరిగిందనీ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అన్వరుల్లా చంద్ర శేఖర్ సుధారాణి ప్రకాశ్ శ్రీదేవి శ్రీను ,పైలాన్ కాలనీ మోడల్ స్కూల్ హెడ్మాస్టర్ శేషు రవీందర్ రాజబాబు లాలోజి, హస్మత్ సామాజిక కార్యకర్త గోరింట్ల శివరామ ప్రసాద్ స్వేరో బత్తుల ప్రసాద్ మహారాజుల సేవా సంస్థ సభ్యులు బద్రి శ్రీను వీరబాబు శ్రీకాంత్ శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం స్టాళ్ల ఏర్పాటు



**గోకవరం, మార్చి 11(నిఘా న్యూస్):** గోకవరం మండల్ ఆఫీస్ వద్ద ప్రతి సోమవారం పకృతి వ్యవసాయ ఉత్పత్తులు స్టాళ్లను గత 30 వారాలు నుండి ఏర్పాటు చేస్తున్నామని మండల ప్రకృతి వ్యవసాయం ఇన్చార్జి దేవి అన్నారు. మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ పంటలు పండించ వచ్చని ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. వీటితో పాటు కరివేపాకు పొడి మునగాకు పొడి, కూరగాయలకు సంబంధించిన అన్ని రకాల పచ్చడ్లు తయారు చేసి అమ్మటం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయాన్ని పాటించాలని మంచి దిగుబడులను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మార్కెట్ యం.టి అబ్బులు ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి దేవి పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి



**పెద్దపల్లి, మార్చ్ 11 (నిఘా న్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించడం జరిగింది ఎన్నికల ముందు సాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి రైతులను నిలువునా ముంచింది. కాలువ నీరులేక వాగుల్లో నీరురాక చెరువులు ఎండి భూగర్భ జలాలలో నీరు తగ్గడం వల్ల బావుల్లో మోటర్లు సైతం నీరు అందడం లేదు గత నెల రోజుల నుండి పొలాలకు నీరు లేక పంటలు ఎండుతున్న రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సారెస్పీ సాగునీరు వెంటనే విడుదల చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువెరుసంపత్కుమార్తోటశ్రీధర్పోగులశ్రీనివాస్ పిల్లలమరిరాములు బంగారిసతీష్ దాసరి కృష్ణ చిర్లంచతిరుపతి పూరెల్లదిలీప్ దాసరి ఆకాష్ సముద్రాలశ్రీనివాస్ నల్లకేశవరెడ్డి కుమార్ రామకృష్ణ చొప్పరిసుమన్ తిప్పనినరేష్ ఉమ్మనవేనాఅనిల్ అజయ్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభం



**బాలాపూర్, మార్చ్ 11 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్యవైశ్య సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించామని ఈ అవకాశాన్ని కార్పొరేషన్ పరిధిలో ఉన్న వైశ్య కుటుంబాలు ఉపయోగించుకోవాలని సంఘం అధ్యక్షులు విట్టా శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్యదర్శి కూర రమేష్ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 24 న నూతన అధ్యక్ష ఎన్నికలు ఉన్నాయని, ఓటు ఉపయోగించు కోవాలంటే సభ్యత్వం తప్పనిసరని అధ్యక్ష బరిలో ఉన్న ఈ ఇద్దరు నాయకులు అన్నారు. తాము ఇప్పటికే సంఘానికి అందరికీ ఆమోదయోగ్యమైన సేవలు చేశామని, భవిష్యత్తులో మరిన్ని సేవలు చేయడానికి తమకు అవకాశం ఇవ్వాలని సభ్యులను కోరారు. కార్పొరేషన్ లోని బాలాపూర్ చౌరస్తా, లెనిన్ నగర్ తదితర కాలనీలలో ఇంటింటికీ తిరిగి సభ్యత్వ నమోదు చేసుకొంటూ తమను ఎన్నుకుంటే సంఘానికి చేసే సేవల హామీ ఇస్తూ తమకు ఓటు వేయాలని విజ్ఞపి చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు యాద సంతోషి రమా, గోపాల్, యూత్ నాయకులు సురేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీపై విచారణ చేపట్టాలి



**రామడుగు, మార్చి 11 (నిఘా న్యూస్):** గత టిఆర్ఎస్ ప్రభుత్వం చొప్పదండి నియోజకవర్గం కోసం మంజూరు చేసిన కుట్టుమిషన్ యూనిట్లు పూర్తిగా పంపిణీ చేయకుండా వాటిని పక్కదారి పట్టించారని, లబ్ధిదారుల ఎంపిక చేసి వారిని ఆన్లైన్ కూడా చేసి వారికి కుట్టు మిషన్లు మాత్రం పంపిణీ చేయలేదని దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరుతూ రామడుగు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ మాకు ఉన్న సమాచారం ప్రకారం 200 యూనిట్లు మంజూరు కాగా కేవలం 70 యూనిట్లు మాత్రమే మంజూరు చేసి మిగతా వాటిని బిఆర్ఎస్ నాయకులు పక్కదారి పట్టించారని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్ ను కోరినట్టు తెలిపారు.

## వైసిపి పాలనలో మహిళలకు సముచిత స్థానం


### ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



**కోనసీమ, మార్చి 11 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తూ పరిపాలనలో 50 శాతం రిజర్వేషన్ పార్టీ పదవులలో సైతం రిజర్వేషన్ కల్పించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రత కోసం దిశా చట్టాన్ని తీసుకొచ్చి వారి భద్రతకోసం కృషి చేస్తుంది అని, మహిళలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తూ వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, ప్రతి సంక్షేమ పథకం మహిళల బ్యాంక్ ఖాతాలలో నేరుగా జమచేసి వారి ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ప్రజా ప్రతినిధులుగా ఇల్లాలుగా అమ్మగా సోదరిగా కూతురిగా మన ఇంట్లో సంతోషాలు నింపుతూ వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న మహిళలను సత్కరించుకుని ఆడపడుచులకు పసుపు, కుంకుమ, గాజులు, చీర, స్వీట్స్ అన్ని ఇచ్చి గౌరవించుకోవడం అదృష్టంగా భవిస్తానని అన్నారు.

## నగర సాధికార సమితి.. కమిటీలకు నియామక పత్రాలు

### తిరుపతి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ సుగుణమ్మ



**తిరుపతి, మార్చి 11 (నిఘా న్యూస్):** తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ నివాసం వద్ద సోమవారం నగర సాధికార సమితి కమిటీ నియామక పత్రం సుగుణమ్మ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి నగరపార్టీ అధ్యక్ష ప్రధానకార్యదర్శి వట్టికుంట శంకర్ నారాయణ మహేష్ యాదవ్.కార్పొరేటర్, ఆర్ సి మునికృష్ణ,రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపుర్ భాస్కర్ యాదవ్, వూట్ల సురేంద్ర నాయుడు సదాశివం,జగన్నాధం,అశోక్,రాష్ట్ర జిల్లా నగర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీలో.. జిఓ నెంబర్ 114 ను అమలు చేయాలి

### తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్



**తిరుపతి, మార్చి 11 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జిఓ నెంబర్. 114 ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేసి వందలాది మంది టీటీడీ కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని తితిదే ఎంప్లాయిస్ బ్యాంకు అధ్యక్షులు, తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ చీర్ల కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం హెల్త్ మెడికల్ ఫ్యామిలీ డిపార్ట్మెంట్ వారు జిఓ నెంబర్. 31.డిటి. 07.03.2024 ప్రకారం జిఓ నెంబర్.114 ను అమలు చేస్తూ దాదాపు 362 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం జరిగిందని జిఓ నెంబర్. 114 ను విడుదల చేసి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్న టీటీడీ లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను ఇంత వరకు రెగ్యులర్ చేయక పోవడం బాధాకరం. ఛైర్మన్, తితిదే కార్యనిర్వహణాధికారి, తితిదే. సమస్య తీవ్రతను పరిగణలోకి తీసుకుని జిఓ.నెంబర్.114 లోని కొన్ని నిబంధనలను టీటీడీ బోర్డు ద్వారా సడలించి, ఆమోదించి టీటీడీ లో పనిచేస్తున్న వందలాది మంది కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని,ఈ జిఓ.నెంబర్.114 ను అమలు చేసిన తరువాత గవర్నమెంట్‌కు నోటిఫికేషన్ పంపించాలని తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## 58వ రోజుకు ఎంవివి పాదయాత్ర



**విశాఖపట్నం, మార్చి 11 (నిఘా న్యూస్):** విశాఖ తూర్పు నియోజకవర్గంలో తన పాదయాత్రకు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని ఎంవివి అన్నారు. గత 58 రోజులుగా సాగుతున్న ఈ పాదయాత్ర సోమవారం నాటికి 16వ వార్డ్ ఇసుకతోట, రామాలయం నుండి వార్డ్ కార్పొరేటర్ మొల్లి లక్ష్మి, మొల్లి అప్పారావుతో, ఎంవి వి సత్యనారాయణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో జగనన్న ప్రభుత్వంతోనే, సమగ్ర అభివృద్ధి సాధ్యమని, సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# వైరా లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట

### ఉత్తమ క్లబ్బులుగా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్



**వైరా, మార్చి 11 (నిఘా న్యూస్):** ఉత్తమ సేవలకు గాను వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ లకు 20 సేవా అవార్డులు లభించాయి జూలై నుండి ఫిబ్రవరి వరకు వైరా లయన్స్ క్లబ్ 350 పైగా కార్యక్రమాలు గ్రేట్ విజన్ క్లబ్ 120 కి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి రీజియన్ త్రీ లోనే నెంబర్ వన్ క్లబ్బులుగా నిలిచింది క్యాలెండర్ ఈవెంట్స్ డయాబెటిస్ ఎన్విరాన్మెంట్ హంగర్ రిలీఫ్ ఉచిత మెగా వైద్య శిబిరం హరితహారం కంటి చికిత్సలు మొక్కలు నాటడం పేదలకు ఆర్థిక సాయం విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం రాయితీతో కుట్టు మిషన్లు విద్యార్థులకు లాప్టాప్‌లు వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలతో పాటుగా ఉత్తమ క్లబ్బు గా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఉత్తమ అధ్యక్షులుగా పెనుగొండ ఉపేందర్ రావ్ వుంద్రు వరలక్ష్మి ఉత్తమ సెక్రటరీగా అబ్బూరి రమేష్ కొరకొప్పుల దివ్య ఉత్తమ కోశాధికారిగా చింతలపూడి వెంకటేశ్వరరావులు అందుకున్నారు. ఆదివారం నిమిషాంబిక కళ్యాణ మండపంలో జరిగిన లగడపాటి రీజియన్ మీట్ లో రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు రాజ్యలక్ష్మి చేతుల మీదుగా ఈ అవార్డులను అందించారు. అనంతరం రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ రీజియన్ లో ఉన్న క్లబ్బులన్నీ మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాయని మెంబర్షిప్ గ్రోత్ లో వైరా లయన్స్ క్లబ్ తల్లాడ క్లబ్ ఖమ్మం మెయిన్ క్లబ్ లు కృషి చేస్తున్నాయని ఆయన అన్నారు. 8 నెలల కాలంలో చేసిన కార్యక్రమాలకు గాను రీజియన్ లో ఉన్న క్లబ్బులకు సేవా కార్యక్రమాలకు అవార్డు అందించా మని తెలిపారు. రాబోయే నాలుగు నెలల పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోని నెంబర్ వన్ స్థాయిలో ఉండాలని ఆయన క్లబ్ అధ్యక్షులకు సూచించారు. పర్మినెంట్ ప్రాజెక్టులకు కృషి చేయాలని తెలిపారు. ఉత్తమ జోన్ చైర్మన్ లు గా డి పి సి రావు డాక్టర్ శ్రీధర్ గౌడ్ చలువాది నగేష్ లకు అవార్డులను అందించారు. వైరా లయన్స్ క్లబ్బులకు జిల్లాలో రీజియన్ 3 లో ఉన్న క్లబ్బులకు అవార్డులు రావడం పట్ల గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరి మధుసూదన్ రావు జిల్లాల క్లబ్బులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ రీజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు కొమ్మినేని శివప్రసాద్ కొమ్మినేని భారతి రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావు ఏపూరి రాజారావు పులి కృష్ణార్జునరావ్ కొత్త వెంకటేశ్వరరావు రాయపూడి వెంకటేష్ నాళ్ళనాగేశ్వరరావు నాగమల్లేశ్వరి గద్దె నీరజ డాక్టర్ కాప చంద్రకళ తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి తదితరులు అభినందనలు తెలియజేశారు.

## మద్యం అమ్మకాలపై వ్యాట్ టాక్స్‌ను నిలిపి వేయాలి



### వైరా ఐఎంఎల్ డిపో ఎదుట రెండో రోజు నిరసన మద్యం షాపుల నిర్వాహకులు

**వైరా, మార్చి 11 (నిఘా న్యూస్):** వైరా ఐఎంఎల్ డిపోలో మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్ టాక్స్ను నిలుపుదల చేయాలని రెండవ రోజు మద్యం షాపుల నిర్వాహకులు మద్యం డిపో ఎదురుగా నిరసన చేపట్టారు. వ్యాట్ టాక్స్ నిరసిస్తూ బార్ షాపుల నిర్వాహకులు మద్యం కొనుగోళ్ల ను నిలిపివేశారు. డిపోలో మద్యం అమ్మకాలు లేక పోవడంతో డిపో వెలవెలబోయింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే మద్యం వ్యాపారులు మద్యం అమ్మకాలపై జీఎస్టీ ఇతర టాక్స్‌లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని దీనికి అదనంగా వాట్ టాక్స్ పేరుతో మరో ఏడు శాతం పెంచటం వలన మద్యం వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేయాలని వాట్ టాక్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్య పరిష్కరించే అంతవరకు కొనుగోలను నిలిపివేస్తామని హెచ్చరించారు. మద్యం డిపోలో గత రెండు రోజులుగా మద్యం కొనుగోలు నిలిచిపోవడంతో సుమారు 15 కోట్ల రూపాయల మద్యం లావాదేవీలు నిలిచి పోయాయి. ఈ సందర్భంగా ఐఎంఎల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు గుర్రాల శ్రీనివాసరెడ్డి, గొర్రెపాటి నరేష్, సుబ్బారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన జంగం సత్తిబాబు



**కోనసీమ, మార్చి 11 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం సందిపూడి గ్రామ ఆరవ వార్డు మెంబర్ జంగం సత్తిబాబు, మరియు సబ్బితి జోసెఫ్ రాజు, సబ్బితి దుర్గాప్రసాద్, సబ్బితి రాజు, గోడి సురేష్ లతో కలిసి గ్రామ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని కండువా కప్పి వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించి, భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.

## ఆత్రేయపురంలో బండారు పర్యటన

### సూపర్ సిక్స్ తో గ్రామాలు సస్యశ్యామలం



**కోనసీమ, మార్చి 11 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రే యపురం మండలం వెలిచేరు గ్రామ శివారు ఊదలమ్మ గౌడగూడెం నందు జరిగిన బాబు ష్యూరిటీ భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అధిక ధరలు, పన్నుల పోటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ సూపర్ సిక్స్ పథకాలు ఆదుకుంటాయని అన్నారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అనంతరం గ్రామాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేస్తామని సత్యానందరావు హామీ ఇచ్చారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 50 ఏళ్ళకే బీసీలకు 4 వేల పెన్షన్ వస్తుందని, బీసీ డిక్లరేషన్ ద్వారా, రక్షణ చట్టం ద్వారా బీసీల అన్నివిధాలుగా ఆదుకొంటామని, రాజకీయ రంగంలో ముందుండేలా భాధ్యత తీసుకొంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామ నాయకులు కార్యకర్తలు యువత మహిళలు మొదలగువారు పాల్గొన్నారు.

## పోలీసులకు స్పోర్ట్స్ షూ పిటి డ్రెస్ అందజేత

### జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్



**తిరుపతి, మార్చి 11 (నిఘా న్యూస్):** జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులకు స్పోర్ట్స్ షూ, పిటి డ్రెస్, లైట్ లగేజ్ బ్యాగ్ లను జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులను ఉద్దేశించి మాట్లాడుతూ మనము ఏ పని చేయడానికి వచ్చామో ఆ పని మీద పూర్తి ధ్యాస పెట్టి పని చేయాలి. అలా చేసి ఎన్నికలలో ఎలాంటి ఘటనలు జరగకుండా విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే కుల, మత, వ్యక్తిగత భావాలు, కోపతాపాలు ప్రదర్శించకుండా నిష్పక్షపాతంగా నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళం అదనపు ఎస్పీలు కులశేఖర్ శాంతిభద్రత, శ్రీనివాస రావు ఏఆర్, డిఎస్పిలు రవీంద్రారెడ్డి, రమణయ్య, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబుకు వివాహ పత్రికను అందజేసిన ఎంపీ నామ



**ఖమ్మం, మార్చి 11 (నిఘా న్యూస్):** ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ, శేష మన్నో జ్యోతి వివాహ మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును స్వగృహంలో కలిసి కుమారుడి వివాహ పత్రిక అందజేసి ఆహ్వానించారు.నామ వెంట ఆయన కుమారుడు భవ్య తేజ కూడా ఉన్నారు.

## ప్రభుత్వ స్థలం హద్దులు నిర్ణయించాలి

### తహసిల్దార్ కు వినతిపత్రం

**వలిగొండ, మార్చి 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు వెంకటాపురం భూమి హద్దులు నిర్ణయించాలని ప్రభుత్వ స్థలం హద్దులు నిర్ణయించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ సభ్యులు కిసాన్ కాంగ్రెస్ నాయకుడు బండారు నరసింహారెడ్డి ఓ బి సి మండల్ అధ్యక్షులు చిలుక మర్రి కనకాచారి మచ్చ గిరి గుట్ట మాజీ ధర్మకర్త లింగయ్య యాదవ్ అరూరు మత్స్య కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ బద్దం రఘుపతి రెడ్డి మొగులయ్య రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



NIGHA TV
కలం నిఘా
నిఘా టివి ఛానల్
కలం నిఘా దినపత్రిక
కలం నిఘా వెబ్ సైట్
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న కలం నిఘా తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని రిపోర్టర్‌లునియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెబరుకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
9618480425





## పుప్పాలగూడలో...

# దేవుడి భూములు మాయం

- అనంత పద్మానాభ స్వామికి చెందిన 90 ఎకరాలు స్వాహా
- కోర్టును ఆశ్రయించిన ఆలయ కమిటీ



**గండిపేట, మార్చ్11 (నిఘా న్యూస్):** ఉద్యమ తెలంగాణ ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధే మా లక్ష్య మని ప్రగల్బాలు పలికిన బారాసా ప్రభుత్వ హేయా ములో అవినీతికి అంతులేదంటున్న ఆలయ కమిటీ సభ్యులు సుమన్ రాజ్ కుమార్. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం ప్రజల పోరాటాలను బేఖాతరు చేసిన తెరాసా. గత ప్రభుత్వ పాలనలో రెవెన్యూ హెచ్ఎండీఏ జీహెచ్ ఎంసీ కార్యాలయాల్లో రాజ్యమేలిన అంతులేని అవి నీతి. రంగారెడ్డి జిల్లా పుప్పాల గూడ రెవెన్యూ పరిధి లో న్యాయస్థానం చొరవతో వెలుగులోకి వచ్చిన అనంత పద్మనాభ స్వామి వేలకోట్ల విలువ చేసే 180ఎకరాల భూముల కబ్జా వ్యవహారం. రంగారెడ్డి జిల్లా గండిపేట మండల పరిధి పుప్పాలగూడా గ్రామంలో ఉన్న అనంత పద్మనాభ స్వామి దేవా లయ భూమిని కొంత కాలంగా బారాసా నాయకుల అండతో రెవెన్యూ అధికారులను ప్రలోభ పెట్టి పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడ్డారని ఆలయ కమిటీ ఆరో పణ. అన్యాక్రాంతమౌతున్న పద్మనాభ స్వామి భూమి కబ్జా రాయుళ్ల నుండి కాపాడి తిరిగి దేవాలయానికి చెందే విధంగా న్యాయస్థానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు సుమన్ రాజ్ కుమార్ కోరారు. ఈ విషయమై సోమవారం ఆలయ ట్రస్ట్ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుప్పాలగూడా స్వామి దేవాలయం భూమి సర్వే నంబర్ 452/ఏ విలేజ్ రెవెన్యూ రికార్డుల్లో 178 ఎకరాలు ఉందని కాగా ప్రస్తుత సమాచారం ప్రకారం 94 ఎకరాలు మాత్రమే మిగిలి 84 ఎకరాలు అధికారులు నాటి పెద్దలు అనబడే గద్దలు ప్రభుత్వ అధికారుల చేతి చాలవతో కబ్జాలాకు గురైందన్నారు.

ఈ విషయమై అలయ కమిటీ తరపున న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు.నాటి అధికార ఘనం తప్పుడు నిర్ణయాల వల్ల దేవాలయ భూము ల్లో అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా కొన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా స్థానికంగా మద్యం డ్రగ్స్ కు బానిసలుగా మారిన యువతీ యువకులు అనేక రాక రకాలైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్నారని దేవాలయ ప్రాంగణంలో రక్షణ కారువైనదని ఆరోపించారు. ప్రయివేట్ వ్యక్తుల కార్యక్రమాల పై కట్టడి విషయమై అధికారులకు పిర్యాదు చేసామన్నారు.

అయినా ఏర్పాటు చేసిన కంచెను గేటును ధౌర్జన్యంగా తొలగిస్తున్న ఆకతాయిలు. దేవాలయ కమిటీ సభ్యులు సిబ్బంది పై రోజురోజుకు ఎదురు దాడులకు పాల్పడుతున్నారనిఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కబ్జాల పాలవుతున్న దేవాలయ భూముల రక్షణ విషయంలో ప్రభుత్వం రెవెన్యూ అధికారులు స్థానిక పోలీసులు తక్షణమే స్పందించి అన్యాక్రాంత మౌతున్న భూముల కబ్జాలు అసాంఘిక చర్యల నుండి కాపాడాలని అనంత పద్మనాభ స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రిని దేవాదాయ శాఖ అధికారులను కోరారు.

## ఏసియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో... ప్రణయ్ రాజ్ కు మూడు స్వర్ణాలు



**ఉప్పల్, మార్చి 11(నిఘా న్యూస్):** పవర్ లిఫ్టింగ్ ఏషియన్ పోటీలలో ఉప్పల్ శేషసాయి నగర్ కు చెందిన యువ లిఫ్టర్ జొన్నపల్లి ప్రణయ్ రాజ్ మూడు స్వర్ణాలు కైవసం చేసుకుని సత్తా చాటారు. ప్రపంచ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి పదవ తేదీ వరకు కిర్జిస్తన్ దేశ రాజధాని బిష్కెక్ నగరంలో పవర్ లిఫ్టింగ్ ఆసియన్ ఓపెన్ ఛాంపియన్షిప్ - 2024 పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రణయ్ రాజ్ అండర్19 విభాగం డెడ్ లిఫ్ట్‌లో 135 కిలోలు, బెంచ్ ప్రెస్ లో 65 కిలోలు, స్క్వాట్‌లో 82.5కిలోలు మొత్తం 282.5కిలోల బరువు ఎత్తి మూడు స్వర్ణాలు గెలుపొందారు. ఉప్పల్ లోని శేషసాయి నగర్‌లో నివసించే ప్రణయ్ రాజ్ ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ రాజ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ డబ్ల్యుపీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఇంటూరి రేఖ పర్యవేక్షణలో నగర శివారులోని కొల్లూరులో గల వీటీడీ. ఫిట్నెస్ సొల్యూషన్స్ జిమ్ లో ఈ పోటీల కోసం ప్రత్యేక శిక్షణ పొందాడు అని తెలిపారు. విదేశీ గడ్డపై దేశ, రాష్ట్ర పేరు ప్రతిష్టలు పెంచే విధంగా విజేతగా నిలిచి మన జాతీయ పతాకాన్ని చేబూని స్వర్ణ పతకాలు అందుకోవడం తమకు గర్వంగా ఉందని అన్నారు. ఈ విజయానికి కారణమైన డబ్ల్యు.పీ.సీ పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఇంటూరి రేఖకు కృతజ్ఞతలు తెపారు.

## ఎండిన పంటలను పరిశీలించిన ఎర్రబెల్లి



**దేవరుప్పుల, మార్చి 12 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, ధరావత్ తండా,ధర్మగడ్డ తండాలలో రైతులు పండించిన వరి పంటలు, మిర్చి పంటలు నీళ్ళు లేక ఎండి పోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మూడు నెలల నుండి నీళ్ళు లేక పండించిన పంటలు ఎండిపోతున్నాయని, స్థానిక ఎమ్మెల్యేకు తమ గోడు విన్నవించినా కూడా పట్టించుకోవట్లేదని, నీళ్ళు లేక పోవడంతో చేతికొచ్చిన పంట పొలాలు పూర్తిగా ఎండి పోతున్నాయని,బోర్లు వేసినా కూడా ఫలితం లేకపోవడమే కాకుండా అప్పుల పాలయ్యామని, మీరే ఎలాగైనా ఆదుకోవాలని రైతులు మాజీ మంత్రికి విన్నవించుకున్నారు. సంబధిత అధికారులకు చరవాణిలో విషయం తెలిపి తక్షణమే రైతులు పండించిన పంట పొలాలకు నీళ్లను అందించాలని, లేనిచో రైతులు ధర్నాలు చేస్తారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి వెంట జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, వైస్ ఎంపిపి కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, గాంధీ నాయక్ మండల నాయకులు బస్వ మల్లేశ్ ఏల సోమ సుందర్, ధరావత్ రాంసింగ్ నాయక్, లింగాల రమేశ్ రెడ్డి, చింత రవి, వంగ అర్జున్ ధరావత్ గేమా నాయక్ సుడిగెల హనుమంత్, బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులున్నారు.

## హామీలు అమలు చేయలేక...

# చేతులెత్తేయనున్న కాంగ్రెస్

- దేశ భవిష్యత్తు కోసం బీజేపీనే గెలిపించాలి
- ఘట్కేసర్ బైక్ ర్యాలీలో ఈటల



**ఘట్ కేసర్, మార్చి11(నిఘా న్యూస్):** భారతదేశాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపటంతో పాటు దేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచ దేశాలకు దాటిన ప్రధాని మోదీని మళ్లీ గెలిపించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటెల రాజేందర్ తెలిపారు. ఘట్ కేసర్ మండల పరిధిలోని జాతీయ రహదారిపై జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బైక్ ర్యాలీలో ఈటల రాజేందర్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డిలు పాల్గొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, మంచి పాలనను అందించే బీజేపీకి మళ్ళీ అధికారం కట్టబెట్టేందుకు సహకరించాలని కోరారు. యువకులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సాధికారత కల్పించే లక్ష్యంతో ప్రధాని మోదీ మై భారత్ వేదికను ప్రారంభించినట్లు తెలిపారు. బీజేపీకి వచ్చిన జన స్పందనను చూసి బీఆర్ఎస్ పారిపోతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలను ఇచ్చిందని, హామీల అమలు సాధ్యం గాక చేతులెత్తేసే తరుణం త్వరలోనే ఉందన్నారు. దేశ సమగ్రతను కాపాడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని మరలా గెలిపించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 200 బైక్ లతో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మున్సిపల్, మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల మోర్చాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలి : సిపిఎం



**రామంతపూర్ మార్చి 11(నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో రామంతపూర్ గణేష్ నగర్ ఎస్ బి ఐ బ్రాంచ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఎలక్ట్రోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దిక్కరించిన ఎస్ బి ఐ చైర్మన్ ను అరెస్టు చేయాలని, ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను కోర్టుకు సమర్పించాలని, ఎన్నికల బాండ్లలో పెద్ద అవినీతి బాగోతం దాగి ఉన్నదని ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే బహిర్గతం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించి ఎస్బిఐ చైర్మన్ వెంటనే అరెస్టు చేయాలంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినోద, శ్రీనివాస్ ఎర్రం జె. వెంకన్, ఎండి గౌస్ భీష్మాచారి ఆర్. కుమారస్వామి, విజయ్ కుమార్ పెద్ద స్వామి రమేష్ ,విశాల్ ఆటో యూనియన్ నాయకులు యాదగిరి, టీవీ స్టూడియో ఆటో యూనియన్నాయకులు ఇమాం పాల్గొన్నారు.

## ఎటువంటి కోరికలు లేకుండా..

### జగన్ రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతా

- ఈనెల 14న వైకాపాలో చెరబోతున్న ముద్రగడ్డ
- వైసీపీలో చేరికపై ముద్రగడ బహిరంగ లేఖ



**కాకినాడ, మార్చ్ 10 (నిఘా న్యూస్):** ఈనెల 14న ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పేర్కొన్నారు. తన చేరికపై ఆయన తన స్వగ్రామమైన కిర్లంపూడి నుండి ప్రజలకు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలను ప్రజలకు తెలిపా ల్సిన బాధ్యత తనకు ఉందన్నారు. జగన్ పిలుపుమేరకు వైకాపాలో చేరుతున్నానని, దానికి మీ అందరి ఆశీస్సులు కావాలన్నారు. మరలా ముఖ్యమంత్రి పీఠంపై జగన్మోహన్ రెడ్డిని కూర్చోబెట్టడానికి ఎటువంటి కోరికలు లేకుండా వారి విజయానికి మీ అందరి సహకారంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. వారి ద్వారా పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు వీలైనంత అభివృద్ధిని చేయించాలని ఆశిస్తూన్నానన్నారు. మీ బిడ్డను అయినా నేను ఎప్పుడూ తప్పు చేయలేదని, ఇకపై చేయను కూడా అని హామీ ఇచ్చారు. ఈనెల 14న వైకాపాలో చేరేందుకు ఉదయం 8 గంటలకు కిర్లంపూడి నుండి బయలుదేరి ప్రతిపాడు, జగ్గంపేట, లాలాచెరువు, వేమగిరి, రావులపాలెం, తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ మీదుగా తాడేపల్లి వెళ్లనున్నట్టు రూట్ మ్యాప్ ను విడుదల చేశారు.

## పోర్టును సందర్శించిన ఐఏఎస్ ల బృందం



**విశాఖపట్నం, మార్చి 11 (నిఘా న్యూస్):** ఐఏఎస్ గా పదోన్నతులు పొందిన వివిధ రాష్ట్రాల కు చెందిన క్యాడర్ కు సంబంధించిన 16 మంది సభ్యులతో కూడిన ఐఏఎస్ ల బృందం విశాఖపట్నం పోర్టుని సోమవారం సందర్శించింది. పోర్ట్ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎగుమతులు దిగుమతులు వాణిజ్యపరమైన అవకాశాలు పోర్టులో జరుగుతున్న ఆధునీకరణకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

## ధరణి దరఖాస్తుల గడువు పెంపు



హైదరాబాద్ మార్చ్ 11 (నిఘా న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్లో పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఇచ్చిన గడువును పొడిగించింది. ఈనెల 9తో గడువు ముగియగా, తాజాగా ఆ గడువును ఈనెల 17 వరకు పెంచింది. పరిష్కరించాల్సిన దరఖాస్తులు పెద్ద మొత్తంలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీసీఎల్ఎ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

# కలెక్టర్ కు ఖాళీ కుర్చీల దర్శనం

- వేలకు రాని ఉద్యోగుల రెండు రోజుల వేతనం కట్ చేయాలని ఆదేశం
- నారాయణపేట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**నారాయణపేట, మార్చ్ 11(నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో కార్యాలయంలో ఒకరిద్దరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, అటెండర్లు తప్ప అన్ని సెక్షన్లలో మిగతా అధికారులు, ఉద్యోగులు ఎవరూ లేక పోవడంతో కలెక్టర్ కార్యాలయంలోని హాజరు రిజిస్టర్‌తో పాటు బయోమెట్రిక్ హాజరు యంత్రాన్ని పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరు లిస్టు ప్రింట్ తీసి తనకు పంపించాలని అక్కడున్న ఉద్యోగిని ఆదేశించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయానికి సమయానికి హాజరు కాని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించి రెండు రోజుల వేతనాన్ని నిలిపి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రత్యేక కౌంటర్ ను ఎవరు నిర్వహిస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించి ఎవరెవరు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. అయితే మున్సిపల్ కమిషనర్ సునీత ఈ నెల 13 వరకు సెలవు పెట్టినట్లు అక్కడి సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. కాగా అంతకు ముందు కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి, ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని, ఎవరైనా పరీక్షకు గైర్హాజరు అయ్యారా అని కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.

## దంతేశ్వరి అమ్మవార్ల జాతర ప్రారంభం



**ఎటపాక, మార్చి 11 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామం లోని సమ్మక్క సారలమ్మ దంతేశ్వరి అమ్మవార్ల జాతర సోమవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. నేడు ఇంటి కుల వెలుపులు తీసుకు రావడం మధ్యాహ్నం మూడు గంటలకు గంగాస్థానం సాయంత్రం ఐదు గంటలకు మండే వెలుగుడు కార్యక్ర మం ఉంటుందని బుధ వారం మరల ఉదయం పద కొండు గంటల నుంచి గుట్ట నుంచి వనదేవతను తీసుకు రావడం సాయంత్రం ఐదు గంటల నుండి గుట్టనుండి సమ్మక్క సారలమ్మ దేవతలను తీసుకురావడం ఎదురు గోళ్ల కలుపుట మరల గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి నిండు జాతర మొక్కుబడులు చెల్లించుట అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అపకా సీతారామయ్య సోమవారం తెలియజేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com